

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 04, జూలై 2025 16 పేజీలు


## పక్కా ప్రణాళిక తో ముందుకు వెళ్ళాలి



2వ పేజీలో...

● చేయి చేయి కలిపిన ఆదివాసీలు..

# అధికారులు ఉన్నా లేనట్లే..



- గిరిజనుల కాయ కష్టంతోవాగుపై వంతెన నిర్మాణం
- ఆదివాసీల ఐక్యతను చాటి చెప్పిన ముత్తారం గిరిజనులు
- ఒంటి కట్ట వాగుపై సిమెంట్ పైపులతో తాత్కాలిక నిర్మాణం
- ఆదివాసీల సంకల్పం ముందు తలవంచిన ఒంటికట్ట వాగు

2 లో..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం), ప్రభాతవార్త

ప్రతి ఏటా బడ్జెట్ లో వేల కోట్ల గిరిజన ఉప ప్రణాళిక నిధుల కేటాయింపులు చేస్తున్నామని ... అడవి బిడ్డల బతులు మార్చడానికి అడుగులు వేస్తున్నామని ప్రగల్భాలు పలికే పాలకులు నివ్వేర పోయేలా ఆదివాసీలు వాగు పై నిర్మించిన వంతెన గురించి ప్రభాత వార్త కధనం..ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన ఆదివాసి గూడెల ప్రజల తలరాత మారడం లేదని చెప్పే సంఘటనకు సజీవ సాక్షంగా నిలిచిన ఘటన ఇది.

2వ పేజీలో...

## యూనివర్సిటీ భూములను జోలికొస్తే ఖబర్దార్



6వ పేజీలో...

రిజిస్ట్రార్ చాంబర్లో విద్యార్థి సంఘాల ధర్నా

విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి కెయూ పోలీస్ స్టేషన్ కీ తరలింపు

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకోం

# లోకల్ ఫైట్



## నువ్వా.. నేనా

- జిల్లా కాంగ్రెస్లో గ్రూపు తగాదాలు
- పంచాయతీ ఎన్నికల ముందు కాంగ్రెసొల్లా పంచాయతీ
- ఆసరా చేసుకుంటున్నా టిఆర్ఎస్, బిజెపి

హనుమకొండ బ్యూరోప్రభాత వ్రార్త

ప్రత్యర్థిని సైతం కౌగలించుకొని కల్పకపోవాలి. చీదరించుకున్న పట్టణట్లు దులుపుకొని పోతేనే రాజకీయం. పంతాలకు పట్టుదలకు పోతే రాజకీయం ఎదగడం చాలా కష్టం. ఎంతటి వారైనా ఓటరుకు తలదించి నమస్కరిస్తేనే రాజకీయ నాయకుల మనుగడ. అందరూ కలిసి ఉండి పోరాడితే ఓటర్ నాడి పట్టుకోవడం కష్టం. అలాంటిది లోకల్ పంచాయతీ ఎన్నికల ముందు వరంగల్ కాంగ్రెసొల్లా పంచాయతీ అంతుచికడం లేదు.

# పక్కా ప్రణాళిక తో ముందుకు వెళ్ళాలి

మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యార్.

వసతుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి

మేడారంలో చేపట్టే పనులను శాశ్వతంగా నిలిచేలా ఉండాలి

కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాస్టర్ ప్లాన్ నివేదిక సమర్పించాలి

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

రెండేళ్లకోసారి జరిగే మేడారం మహా జాతర సందర్భంగా చేపడుతున్న పనులు శ్వాశతంగా నిలిచేలా పనులను పూర్తి చేయాలని, ప్రతి జాతరకు వందల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ పనులు చేపడుతున్నమని తెలంగాణ ఎండోమెంట్ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ అన్నారు. గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అడ్వైజర్ గోవిందహరి లతో కలిసి శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా సౌకర్యాల ఏర్పాటు కొరకు స్టూడియో వన్ ఆర్కిటెక్టర్ రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై క్షేత్ర స్థాయిలో పరిశీలన, పూజారులు, అధికారులతో చర్చించుటకు సమావేశ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మేడారం వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనుల మాస్టర్ ప్లాన్ నివేదికను కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పక్కా ప్రణాళికతో రూపొందించాలని అన్నారు. కోటిన్నర భక్తులు హాజరయ్యే ఈ నాలుగు రోజుల జాతరకు జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని అన్నారు. ప్రతి జాతరకు కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నమని, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. అంతుముందు జంపన్న వాగు, చిలుకలగుట్ట, కన్నెపల్లిలోని సారలమ్మ దేవాలయంను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎండోమెంట్ అడ్వైజర్



గోవిందహరి తో కలిసి మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకోగా సమ్మక్క సారలమ్మ పూజారులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికి గద్దెలపైకి తోడుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంత రావు, ఈఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, పూజారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో లోకల్ ఫైట్...

పంచాయతీ ఎన్నికల ముందు కాంగ్రెసోల్లా పంచాయతీ....

జిల్లా కాంగ్రెస్లో గ్రూపు తగాదాలు...

ఆసరా చేసుకుంటున్నా టిఆర్ఎస్, బిజెపి....

హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త : ప్రత్యర్థిని సైతం కౌగలించుకొని కల్పుకపోవాలి. చీదరించుకున్న పట్టణట్లు దులుపుకొని పోతేనే రాజకీయం. పంతాలకు పట్టుదలకు పోతే రాజకీయం ఎదగడం చాలా కష్టం. ఎంతటి వారైనా ఓటరుకు తలదించి నమస్కరిస్తేనే రాజకీయ నాయకుల మనుగడ. అందరూ కలిసి ఉండి పోరాడితే ఓటర్ నాడి పట్టుకోవడం కష్టం. అలాంటిది లోకల్ పంచాయతీ ఎన్నికల ముందు వరంగల్ కాంగ్రెసొల్లా పంచాయతీ అంతుచికడం లేదు. వరంగల్ తూర్పు కాంగ్రెస్ లో పంచాయతీ తారస్థాయికి చేరింది. ఎవరికి వేటు పడుతుందో అని బిజెపి, టిఆర్ఎస్ ఎదురుచూస్తుంది. రోజురోజుకు కాంగ్రెస్ పంచాయతీ ముదిరి పాకనపడ్డది. కాంగ్రెస్ అధిష్టానానికి పంచాయతీకి సంబంధించిన ఫిర్యాదులు అందాయి. కొండా తీరుపై కాంగ్రెస్ అధిష్టానం కొంత సీరియస్ తీసుకుందని అనిపిస్తుంది. ట్విట్టర్ కలంకం కొండా సుస్మిత పటేల్ ఇటీవల పరకాల నుండి తాను ఆస్పెండ్ అని ట్విట్టర్లో పోస్ట్ చేయడం జరిగింది. ట్విట్టర్లో పోస్ట్ చూసిన పరకాల స్థానిక ప్రస్తుత ఎమ్మెల్యే రేవుడు ప్రకాష్ రెడ్డి అనుచరుల్లో అంతర్ మదనం మొదలైంది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తానని, రాజకీయాల్లో పాల్గొనడానికి ఉత్సాహంగా ఉన్నానని సుస్మిత ప్రకటించడం జరిగింది. మొదటి నుండి సుస్మిత రాజకీయాలపై ఆసక్తి ఉన్నట్టు పలుమార్లు రకరకాల సమావేశాలలో ఆమె తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇప్పుడు ఏకంగా పరకాల నుండి పోటీ చేయడానికి సంసిద్ధంగా ఉన్నా అనడం చర్చకు దారితీసింది. వరంగల్ తూర్పు లో కొండా మాటలు రాజకీయ దుమారం లేపగా, పరకాల నియోజకవర్గం లో సుస్మిత ట్విట్టర్ పోస్ట్ మరో రాజకీయ దుమారానికి తెరలేపింది. ఒకవైపు భర్త కొండ మురళి వాక్యాలు, మరోవైపు కూతురు సుస్మిత పటేల్ పోస్టులు మంత్రి సురేఖకు కొంత ఇరకాటానికి గురిచేసింది. సుస్మిత ది సొంత నిర్ణయమే మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత ఇటీవల పెట్టిన ట్విట్టర్ పోస్టుకు తన సొంత నిర్ణయమని సురేఖ అనడం కార్యకర్తల్లో అయోమయానికి గురిచేస్తున్నాయి. తల్లిదండ్రులు తెలియకుండా కూతురు తన సొంత నిర్ణయాలు తీసుకోదని వారికి తెలిసే ఇంటి పోస్టులు పెట్టినట్లు పరకాల కాంగ్రెస్ నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు బెంబేలు ఎత్తుతున్నారు. ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలిచి పనిచేస్తుండగా అదే పార్టీ నుండి పదవి కాలం ముగియకుండానే ఇలాంటి వాక్యాలు రావడం రేవుడ్ ప్రకాష్ రెడ్డి వర్గంలో కొంత అసంతృప్తి జ్వాలలు వెలువతాయి. సుస్మిత పటేల్ తన తల్లి సురేఖ ఎన్నికల సమయంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. తల్లి గెలుపుకు తన వంతు సహకారాన్ని అందించారు. కొండ దంపతుల రాజకీయ వారసురాలిగా సుస్మిత పటేల్ చెప్పకనే నేడు చెప్పారు. లోకల్ ముందు కాంగ్రెసొల్లా పంచాయితీ రెండు మాసాల్లో పంచాయతీ ఎన్నికలు జరిపించాలని హైకోర్టు ఎన్నికల కమిషనకు నియమావళి విడుదల చేశారు. లోకల్ పంచాయతీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పంచాయతీ రోజురోజుకు తారాస్థాయికి చేరుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి దాదాపు సంవత్సరం నర గడిచి లోకల్ ఎన్నికలకు పోబోతున్నది. లోకల్ ఎన్నికల్లో అంతట కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని భావిస్తుండగా వరంగల్ జిల్లాలో మాత్రం కాంగ్రెస్ నాయకులు మధ్య వర్గ పోరు నడుస్తున్నది. ఇది అదునుగా బిజెపి బిఆర్ఎస్ అసమతి వర్గాన్ని దగ్గర తీసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నది. కాంగ్రెస్ వర్గ పోరుతో ఇబ్బందులు పడుతున్న కార్యకర్తలు వేరే పార్టీపై మొగ్గు చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వర్గాల పోరు భరించలేక పార్టీలు మారే ఆలోచనలు కార్యకర్తలు మదన పడుతున్నారు. ఏది ఏమైనా రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సమిష్టిగా ఉంటేనే విజయాలు అందుతాయని సత్యాన్ని గ్రహించి ముందుకు పోతేనే విజయం కలుగును.

## చేయి చేయి కలిపిన ఆదివాసీలు..

# అధికారులు ఉన్నా లేనట్లే..

గిరిజనుల కాయ కష్టంతో వాగుపై వంతెన నిర్మాణం

ఆదివాసీల ఐక్యతను చాటి చెప్పిన ముత్తారం గిరిజనులు

ఒంటి కట్ట వాగుపై సిమెంట్ పైపులతో తాత్కాలిక నిర్మాణం

ఆదివాసీల సంకల్పం ముందు తలవంచిన ఒంటికట్ట వాగు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం), ప్రభాతవార్త :

ప్రతి ఏటా బడ్జెట్ లో వేల కోట్ల గిరిజన ఉప ప్రణాళిక నిధుల కేటాయింపులు చేస్తున్నామని ... అడవి బిడ్డల బ్రతులు మార్చడానికి అడుగులు వేస్తున్నామని ప్రగల్బాలు పలికే పాలకులు నివ్వేర పోయేలా ఆదివాసీలు వాగు పై నిర్మించిన వంతెన గురించి ప్రభాత వార్త కధనం..ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన ఆదివాసి గూడెల ప్రజల తలరాత మారడం లేదని చెప్పే సంఘటనకు సజీవ సాక్షంగా నిలిచిన ఘటన ఇది. ఎన్నో ఏండ్ల నుండి గోస పడుతున్న సమస్యకు ఐక్యంగా గిరిజనులు ముగింపు పలికారు. ప్రతి ఏటా వానాకాలం వారిపాలిట శాపంగా మారుతోంది. వానాకాలం వచ్చిందంటే ముత్తారం గ్రామం లోని ఆదివాసీల గుండెల్లో భయం మొదలు అవుతుంది. వర్షాల కారణంగా కొండలు కోనల నుండీ గ్రామం చుట్టూ ప్రవహిస్తూ ఉంటుంది. ఈ మూడు నెలలు బాహ్య ప్రపంచం తో పూర్తిగా సంబంధాలు తెగిపోతాయి. అనారోగ్య సమస్యలు వచ్చినా, గర్భవతులు ప్రసవం జరగలన్నా వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రి కి రావాలి. కానీ వానాకాలం సమయం లో ఒంటి కుంట వాగు ఉదృతంగా పొంగుతున్న సమయం లో ప్రతి ఏడాది ఇద్దరు ముగ్గురు ఆదివాసీలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఆదివాసుల అభివృద్ధి కోసం ఆవిర్భవించిన ఐటీడీఏ పాలకవర్గం తలదించుకోవాల్సిన సందర్భం ఇది. ఓనమాలే తెలియని నిరక్షరాశుల సంకల్పం ముందు ఒక విధంగా ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం చెందిదనే చెప్పాలి. ఈ ఘటనకు వేదికగా నిలిచిన ఒంటి కట్ట వాగు పై ఆదివాసీలు ఒక్కటై తాత్కాలిక వంతెన నిర్మించుకున్న సంఘటన ఇది.

విషయ పూర్వపరాలలోకి వెళితే ఒంటికట్ట వాగు సమీప ఆదివాసీలు ఐక్యతను చాటి చెప్పారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకు అనే మాటను ఆదివాసీలు అక్షర సత్యం చేస్తూ ఏకంగా వాగు పై వంతెన నిర్మించారు. ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాలు సమస్య పరిష్కరిస్తాయని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసి అలసిపోయిన అడవి బిడ్డలు నడుంబిగించారు. ఐక్యంగా చేతులు కలిపి ఎన్నో ఏండ్లుగా ఇబ్బంది పడుతున్న వాగు సమస్యను పరిష్కరించుకున్నారు. ఐక్యమత్యమమే మహాబలం అనే సూక్తిని నిజాన్ని ఆచరించి ఆధునిక సమాజానికి సాటి చెప్పారు.(నూగూరు) వెంకటాపురం మండలం ఆలుబాక పంచాయతీ పరిధిలోని ముత్తారం గ్రామ ఆదివాసీలు ఐక్యతగా సమస్య పరిష్కరించుకొని ఆదర్శంగా నిలిచారు. ఎన్నో ఏండ్లుగా వాగుపై వంతెన కోసం ప్రభుత్వాలకు మొర పెట్టుకున్న అధికారులు స్పందించకపోవడంతో ఆదివాసీలే ముదడుగు వేశారు . ఆదివాసీ లందరు ఐక్యంగా ఒంటి కుంట వాగుపై సిమెంట్ పైపులు వేసి తాత్కాలిక వంతెన నిర్మించుకున్నారు. ఈ గూడెం లో సుమారు 120 కుటుంబాలు నివసిస్తుండగా, వర్షాకాలంలో వాగులు పొంగితే బాహ్య ప్రపంచంతో సంబంధం పూర్తిగా తెగిపోతుంది. ఆలుబాక ప్రధాన రహదారి నుండి ముత్తారం దాదాపు 4.5 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో, రాకపోకలకి ఇదే మార్గం. అయినా ఇన్నాళ్లుగా కనీస రోడ్డు, వంతెన వంటి మోలిక వసతులు లేకుండా జీవితం సాగిస్తున్న ఆదివాసీలు చివరకు తమ శక్తి సామర్థ్యాలతో వంతెన నిర్మించుకున్నారు. గ్రామ పెద్దలు కుంజా సూరిబాబు, బొగ్గుల లక్ష్మయ్య, బాడిశ కన్నయ్య, సోడి గోపి గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.








# స్థానికంలో విజయకేతనం ఎగురవేయాలి

**-టిపిసిసి ఉపాధ్యక్షులు**

**చిట్ల సత్యనారాయణ**

*సంగెం, జూలై 3, ప్రభాతవార్త*



స్థానికంలో విజయకేతనం ఎగురవేయాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోనే అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో విజయబాహుట ఎగురవేయాలనే దిశగా దేశంలోనే చరిత్రలో లేని విధంగా మొదటి సారిగా గ్రామస్థాయి, మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం జులై 4న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే మహాసభను విజయవంతం చేసేందుకు పరకాల నియోజకవర్గ స్థాయిలోని ఆయా మండలాల గ్రామ, మండల అధ్యక్షుల సమన్వయ కమిటీ సమావేశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ ముఖ్య అధ్యక్షునిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో జులై 4వ తేదిన ఎల్బీ స్టేడియంలో జరుగనున్న మహాసభకు ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గె పాల్గొంటున్న సందర్భంగా ఈ యొక్క మహా బహిరంగ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అత్యధిక సంఖ్యలో సర్పంచ్, ఎంపిటిసి జడ్పిటిసి స్థానాలు గెలిపించాలని ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాల్లో ఒక సైనికుడిలాగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని సాధించాలని అన్నారు. ప్రతి నియోజకవర్గం నుండి 500కు పైన తరళిరావాలని పట్టణ స్థాయి వరకు వెయ్యి మంది ముఖ్య నాయకులు తరళిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకు నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్యేలు విజయవంతం చేయడానికి గ్రామ మండల అధ్యక్షులను తరళించి సభను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలం నుండి గ్రామ స్థాయి అధ్యక్షులు మండల స్థాయి అధ్యక్షులు ఈ యొక్క మహాసభను విజయవంతం చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక క్రమశిక్షణతో సైనికుడిలా పనిచేసి సర్పంచ్‌లను, ఎంపిటిసిలను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల సంక్షేమంలో తీసుకెళుతూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. జులై 4న జరుగబోయే సభను విజయవంతం చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల్లో అత్యధికంగా మెజార్టీ సాధించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కానుకగా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొతుకూరి ధర్మారావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్‌రెడ్డి, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, గీసుగొండ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జనగాం రమేష్, చాద కొమురారెడ్డి, గీసుగొండ మండల మాజీ ఎంపిపి బి.సౌజన్య, సంగెం మండల మాజీ జడ్పిటిసి వీరమ్మ, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, సంగెం మండల నాయకులు మెట్టుపల్లి రమేష్, కందకట్ల నరహరి, జిల్లా నాయకులు అడ్వకేట్ శ్రీనివాస్‌రెడ్డి, కొండేటి కొమురారెడ్డి, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్లు అట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో లేగదూడల మృతి

*పర్వతగిరి, జులై 3, ప్రభాతవార్త*



విద్యుద్ఘాతంలో లేగదూడలు మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన బొట్ల కొమురయ్యకు చెందిన రెండు లేగదూడలు విద్యుత్ షాక్‌తో మరణించాయని విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే లేగదూడలు మరణించాయని రైతు కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని వారు కోరారు.

## స్టాక్ ట్రేడింగ్ పేరుతో రూ.12 లక్షలు స్వాహా

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు**

**సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**సీఐ నరేష్ కుమార్**

*భూపాలపల్లి రూరల్, జులై 03, ప్రభాతవార్త :*

స్టాక్ ట్రేడింగ్ పేరిట రూ.12 లక్షలు దోచేశారు అంటూ ఓ బాధితుడు భూపాలపల్లి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కృష్ణా కాలనీకి చెందిన ఒక ఉద్యోగికి వాట్సాప్ ద్వారా స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ అడ్వైసర్ మంటూ, కావ్య మరియు సంధ్య అనే మహిళలు సంప్రదించి పెట్టుబడి ప్రణాళికను గురించి వివరించారు. మీరు కేవలం 15 రోజుల్లో 50 శాతం లాభాలు సాధించవచ్చునని నమ్మించారు. దీంతో ఆశపడిన బాధితుడు మొదట రూ. 1 లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టాడు. దానికి వచ్చిన లాభాన్ని ఇచ్చారు. ఆతర్వాత భాదితుడు దశలవారీగా రూ.12 లక్షలు పెట్టేశాడు. తరువాత వారి వాట్సాప్ నెంబర్లని మార్చివేశారు. దీనితో బాధితుడు భూపాలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయాగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని సీఐ నరేష్ కుమార్ తెలిపారు.అదే విధంగా ఫేక్ డీపీల ద్వారా ఫేసుబుక్ , ఇన్స్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి ఆపదలో ఉన్నామని మెసేజెస్ పెట్టి డబ్బులు అడుగుతారని, మీ షో లో ఆఫర్ పేరిట బురిడీ కొట్టించి డబ్బులు కాజేస్తున్నారని, డిజిటల్ అరెస్ట్ పేరిట మోసాలకు పాల్పడుతున్నారని, పీఎం కిసాన్ యోజన పేరిట ఏపీకే ఫైల్స్ ని వాట్సాప్ గ్రూపుల్లో పంపి మొబైల్స్ ను హాక్ చేసి డబ్బులు కాజేస్తున్నారని.. వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ సూచించారు.

## బచ్చన్నపేట తహసీల్దార్‌గా రామానుజాచారి

*బచ్చన్నపేట, జులై 3 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండల తహసీల్దార్‌గా రామానుజాచారి గురువారం బాధ్యతలు చేపట్టారు. బచ్చన్నపేట రెవెన్యూ కార్యాలయంలో కొంతకాలం డిప్యూటీ తహసీల్దార్‌గా, తదుపరి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఫణికిషోర్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రస్తుతం రఘునాథపల్లి మండల తహసీల్దారుగా బదిలీపై వెళ్లారు. నర్మెట మండలంలో కొంతకాలంగా తహసీల్దార్‌గా పనిచేసిన రామానుజాచారి బచ్చన్నపేట తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ మాట్లాడుతూ భూభారతిలో రైతుల సమస్యలు ఏమున్నా మధ్యవర్తుల ప్రైవేల్లేకుండా నేరుగా సంప్రదించాలని, సమస్యలు పరిష్కరించుకోవాలని వెల్లడించారు.

## రఘునాథపల్లి తహసీల్దార్‌గా ఫణికిషోర్

*రఘునాథపల్లి, జూలై 3 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట నయాబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఫణి కిషోర్ రఘునాథపల్లి ఇంచార్జ్ తహసీల్దార్‌గా గురువారం తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా నూతన తహసీల్దార్ ఫణికిషోర్ మాట్లాడుతూ మండలంలోని రైతులు భూమికి సంబంధించిన ఎలాంటి సమస్యలు, సందేహాలు ఉన్నా నేరుగా తనను సంప్రదించాలని ఆయన తెలిపారు.



## నేడు హైదరాబాద్‌లో జరిగే ఖర్గే సభకు కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరండి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

*పాల్వంచ టౌన్, జులై 3 - ప్రభాతవార్త:*



ఈ నెల 4 తేదీన అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైద్రాబాద్ వస్తున్న సందర్భంగా జరిగే కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలు తరలిరావాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్‌లోని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుమారు 15 వేల మందితో హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయనున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కార్యకర్తలు చేపట్టే ప్రచార కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేయనున్నారని కొత్వాల అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఖర్గే తో పాటు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రాష్ట్ర మంత్రులు పిసిసి కమిటీ సభ్యులు పాల్గొననున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ డైరెక్టర్ ఎస్వీఆర్కె ఆచార్యులు, ఆర్టీఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, బద్దికిషోర్, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, షేక్ చాంద్ పాషా, పులి సత్యనారాయణ, డిష్ నాగేశ్వరరావు, చింత నాగరాజు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి మాలోత్ కోటి నాయక్, వాసుమల్ల సుందర్రావు, అలెక్స్, ఓశెట్టి సాంబయ్య, ఎస్ కే భాష, కటుకూరి శేఖర్, బోధ శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, భవాని, బండి నాగరాజు, కొత్తపల్లి రవి, లింగయ్య నాయక్, దాసరి యాకయ్య, దేవీలాల్ ,కామాచారి, కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట నయాబ్ తహసీల్దార్‌గా శంకర్

*బచ్చన్నపేట, జులై 3 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండల నయాబ్ తహసీల్దార్‌గా సిహెచ్. శంకర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. బచ్చన్నపేట రెవెన్యూ కార్యాలయంలో కొంతకాలం డిప్యూటీ తహసీల్దార్ గా తదుపరి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఫణి కిషోర్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రస్తుతం రఘునాథపల్లి మండలం తహసీల్దారుగా బదిలీపై వెళ్లారు. రఘునాథపల్లిలో డీటీ గా పనిచేసిన శంకర్ బదిలీపై బచ్చన్నపేట డీటీగా బాధ్యతలు చేపట్టారు.






# మంత్రి ఇలాకాలో సంక్షేమ పథకాలు శూన్యం..!?

**కాటారంలో ఇందిరమ్మ ఇండ్ల ఊసే లేదు..!**

**బిఆర్ ఎస్ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్**

కాటారం, జూలై 3, ప్రభాతవార్త

అంగట్లో అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అనే విధంగా కాటారం మండల ప్రజల పరిస్థితి ఏర్పడ్డదని బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిల్ల కిరణ్ ఆరోపించారు. ..పేరుకే మంత్రి సొంత మండలం కానీ సంక్షేమ పథకాల్లో ఈ ప్రాంత ప్రజలకు మాత్రం శూన్య హస్తాలే అని అన్నారు.కాటారం మండలంలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల ఊసే లేకపోవడం బాధాకరం అన్నారు.త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభమని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇక్కడ చూసుకున్నట్లయితే కాటారం మండలంలో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లు ఎవరికిచ్చారని ప్రశ్నించారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చెప్పాలలే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు చూస్తుంటే రాబోయే మూడేళ్లలో 20 లక్షల ఇళ్లను పూర్తి చేస్తామని



చెప్తున్నారు కానీ ఇక్కడ "రెండు" ఇండ్లు కూడా ఇచ్చిన పరిస్థితి లేదని విమర్శించారు. అదేవిధంగా ఇప్పటికే రాష్ట్రంలో రెండు లక్షల 37 వేల ఇండ్లను ఇవ్వడం జరిగిందవి పూర్తయ్య దశలో ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. మంథని నియోజకవర్గం కాటారం మండలంకు సంబంధించిన మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లు ఎక్కడికిపోయినాయన్నారు. వచ్చిన ఇల్లు ఎవరి జేబులోకపోయినాయో చెప్పాలని ప్రశ్నించారు. ..అర్హులైన నిరుపేదల ఇల్ల కోసం వేచి చూస్తున్నారని, రాజకీయ అవసరాల కోసం ఎలక్షన్ లో ఓట్ల కోసం ఎలిజిబిలిటీ లిస్ట్ అని ఇచ్చారు కానీ ఇప్పటివరకు అర్హులకి ఒక్క ఇండ్లు కూడా సాంక్షన్ చేసిన దాఖలాలు లేవు కానీ మరి పక్క నియోజకవర్గాలను చూస్తే అక్కడ ఒకటో రెండో ఊరుకి పదో ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్ లు లబ్ధిదారులకు ఇస్తున్నారన్నారు. కానీ కాటారం మండలంలో మంథని నియోజకవర్గంలో ఇప్పటివరకు లబ్ధిదారుల ఎంపిక ఎందుకు జరగడం లేదని వెనకాల ఉన్న కారణాలేంటో ప్రజలకి చెప్పాలని, గతంలో ఇదే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇండ్ల స్కామ్ కూడా జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి మంత్రి ఏమో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని అంటున్నారనీ, కానీ ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కూడా సాంక్షన్ కాలేదంటే దీంట్లో శ్రీధర్ బాబు, శ్రీనుబాబు అనుచరుల హస్తమేమైనా ఉందా అన్న సందేహము రాక మానదన్నారు. మొన్నటికి మొన్న పేపర్ వార్తల్లో చూసినం ఇంటికి లక్ష రూపాయలు చొప్పున కాంగ్రెస్ పార్టీ నాయకులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఒకవేళ ఇల్లు కావాలంటే లక్ష రూపాయలు ఇస్తేనే వస్తాయంటే ఆ విషయమైనా చెప్పండి లేదా మోసపూరితమైన మాటలతో పబ్బం గడుపుతున్నామని దుదిల్ల శ్రీధర్ బాబు ఈ ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఖమ్మం పల్లి సందీప్

మల్హార్ రావు, జూలై 3, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచెర్ల ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని మండల అధ్యక్షులు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ మరియు మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ సీనియర్ నాయకుడు మంతెన సమ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఖమ్మంపల్లి సందీప్ మాదిగ ఉపాధ్యక్షులుగా ఇందారపు రాజ సమ్మయ్య మరియు ఇందారపు సాగర్ ప్రధాన కార్యదర్శిగా జంగం పోశయ్య సహాయ కార్యదర్శిగా తుంగపల్లి రమేష్ ప్రచార కార్యదర్శిగా జంగం సమ్మయ్య కోశాధికారిగా ఇందారపు వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులుగా తాండ్ర మల్లేష్ మరియు కేసారపు చంద్రయ్య లను నియమించడం జరిగింది కార్యక్రమంలో ఇందారపు ప్రభాకర్, నారామల్ల నవీన్ ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు ఇందారపు సిద్దు బూడిద సదానందం ఇందారపు కుమార్ ఇందారపు శ్రీకాంత్ బూడిద సది తాండ్ర పవన్ జంగం అనిల్ ఇందారపు చరణ్ ఇందారపు ఆది తాండ్ర చిరంజీవి ఇందారపు రోజన్ పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బీసీలను మోసం చేసిందనడం హాస్యస్పదం...!

**బిజెపి పార్టీ మండల సీనియర్ నాయకుడు కన్నెబోయిన ఐలయ్య యాదవ్**

మహదేవపూర్, జూలై 3, ప్రభాతవార్త



బిజెపి పార్టీ బీసీలను మోసం చేసిందని బీసీ సంఘం డివిజన్ నాయకుడు విజయగిరి సమ్మయ్య అనడం హాస్యస్పదమని బిజెపి పార్టీ మహదేవపూర్ మండల సీనియర్ నాయకుడు కన్నెబోయిన ఐలయ్య యాదవ్ పత్రికా ప్రకటన ద్వారా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బిజెపి పార్టీ అన్ని కుల,మత, సంఘాలను కలుపుకుపోయే పార్టీగా రాష్ట్రంలోనే కాకుండా దేశ నలుమూలల అవతరించిందని అన్నారు. బిజెపి పార్టీపై బూరదల్లే ప్రయత్నం కొన్ని దుష్టశక్తులు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. బీసీలకు పెద్దపీట వేసిన పార్టీయే బిజెపి పార్టీ అని, ఒక బీసీ బిడ్డను దేశానికే ప్రధానమంత్రిగా చేసినటువంటి పార్టీ బిజెపి పార్టీ అని గుర్తు చేశారు. అంతేకాకుండా గతంలో రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసినటువంటి బండి సంజయ్ ఒక బీసీ బిడ్డ కాదా అని ప్రశ్నించారు. పార్టీ ఎక్కడ కూడా రాష్ట్ర అధ్యక్షుడిని బీసీలను చేస్తామని చెప్పిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. సంఘాల పేరుతో పబ్బం గడుపుకునే కొంతమంది నాయకులు మా బిజెపి పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అటువంటి ఆలోచనలు మానుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. మీరు పని చేసే పార్టీలో ఎంత మంది బీసీ బిడ్డలు గ్రామస్థాయి నుండి మొదలుకుంటే రాష్ట్ర స్థాయి వరకు వారికి అవకాశం కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. మీ పార్టీలో రాష్ట్ర అధ్యక్షుడు గాని, వర్కింగ్ ప్రెసిడెంట్ గాని, కనీసం మండలి చైర్మన్ లనైనా బీసీలకు అవకాశం కల్పించారా అని ప్రశ్నించారు. బిజెపి పార్టీకి నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులైన రామచంద్ర రావు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

## నేటి ఖర్గే సభను విజయవంతం చేయాలి

**టీపీసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు**

కాటారం, జూలై 3, ప్రభాతవార్త




హైదరాబాద్ లోని ఎల్ బి స్టేడియం లో 4వ తేదీ న నేడు ఏర్పాటు చేసిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే సభను విజయ వంతం చేయాలని, గ్రామ శాఖ అధ్యక్షుల నుండి మొదలు కొని మండల పార్టీ అధ్యక్షులకి, మాజీ ఎంపీపీలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ..గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే నేరుగా సమావేశం కావడం దేశంలోనే మొదటిసారి అని శ్రీనుబాబు తెలిపారు. తెలంగాణ అనంతరం దేశవ్యాప్తంగా ఈ తరహా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న సభ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు మంథని నియోజకవర్గంలోని గ్రామశాఖ అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షులు, జిల్లా శాఖ అధ్యక్షులు ఒకరికొకరు సమాచారం చేరవేసుకొని సమన్వయంతో సభకు హాజరుకావాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ఒక వరం.

**మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి.**

చిట్యాల, జూలై 3 ప్రభాతవార్త:



ఓపెన్ స్కూల్ వయోజనులకు గొప్ప వరమని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో గురువారం ఆయన మాట్లాడుతూ, చదువు మధ్యలో మానేసిన వయోజనులకు ఓపెన్ స్కూల్ ఒక వరమనీ చెప్పారు. ఎవరైనా ఓపెన్ స్కూల్ ద్వారా తమ విద్య అవకాశాలను మెరుగుపరుచుకుని,జీవితంలో రాణించవచ్చని పేర్కొన్నారు. ఓపెన్ టెన్త్ కోసం, టి సి. ఆధార్ కార్డు రెండు ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రము తో పాటు నిర్ణీత ఫీ చెల్లించాలని కోరారు. ఓపెన్ ఇంటర్ కోసం 10వ తరగతి మెమో, ఆధార్ కార్డు, రెండు ఫోటోలు, నిర్ణీత ఫీ, కుల ధ్రువీకరణ పత్రము తో జడ్.పి.హెచ్.ఎస్ చిట్యాల పాఠశాలలో కలవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 8897057622 నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## తాడిచెట్టు పైనుండి పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

రేగొండ జూలై 3 ప్రభాతవార్త :



ఇటీవల ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలైన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. వారం రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన ఓరంగంటి సాయిలు (50) ప్రమాదవశత్తు తాడిచెట్టి పైనుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. చుట్టుపక్కల వారు గమనించి ఆసుపత్రికి తరలించారు. హనుమకొండలోని ఓ ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సాయిలు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య స్వరూప, కూతురు, కుమారుడు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాయిలు గౌడ వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సమయంలో తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందడం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సాయిలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గౌడ కులస్తులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## స్థానిక సర్పంచ్ ఎంపిటిసిల ఎన్నికల్లో సత్తా చాటాలి

పర్వతగిరి, జులై 3, ప్రభాతవార్త

రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చట్టాలని పర్వతగిరి బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి జోరిక రమేష్ అన్నారు. గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు కొంకపాక, చౌటపల్లి, అన్నారం, మల్యాతండా ఎంపిటిసి పరిధిలో మూడుత్తులతండా, హాట్యతండా, రావూరు, దుపతండా, పెద్దతండా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎన్నికల ఇంచార్జి జోరిక రమేష్, పర్వతగిరి సొసైటి అధ్యక్షులు మనోజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, చౌటపల్లి క్లస్టర్ ఇంచార్జి బుద్దే వెంకన్న, మాజీ జడ్పిటిసి లునావత్ పంతులు, చిన్నపాక శ్రీనివాస్, మండల ఎన్నికల ఇంచార్జిలు హరికృష్ణ, ఆదామ్, సుభాష్, మధూకర్, గందం బాలరాజు, చింతల శ్రీనివాస్, బానోతు వంఎకన్న, బాబు, తదితరులు పాల్గొన్నారు.



## పింగిలి కళాశాల వాణిజ్యం విభాగం జాతీయ సెమినార్ కరపత్రిక ఆవిష్కరణ

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూలై 3 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పిజి కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు ను సెప్టెంబర్ నెలలోని 17, 18 వ తేదీలలో నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్. బి. చంద్రమోళి పేర్కొన్నారు. ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్.కే ప్రతాపరెడ్డి ఆవిష్క రించారు.ఈ జాతీయ సదస్సు ముఖ్య ఉద్దేశం వాణిజ్యం మరియు నిర్వహణ రంగంలో కృత్రిమ మేధస్సు ఉపయోగించడం వల్ల ఉండే అవకాశాలు మరియు సమస్యలను రూపురేఖలను పునర్నిర్మించడంలో కృత్రిమ మేధాశక్తి పాత్ర ,అదేవిధంగా, మానవ వనరుల నిర్వహణలో మరియు ఆర్థిక నివేదికల విశ్లేషణలో ఏ విధమైన ప్రభావం చూపుతుందో తెల్సుకోవడానికి నిర్వహిస్తు న్నామని



సదస్సు కన్వీనర్ మరియు సెక్రటరీ డాక్టర్ పెండ్యాల రాజిరెడ్డి తెలియజేశారు. నిష్ణాతులతో చర్చించి విదానపరమైన నిర్ణయాలు తీసుక్నొటామని కన్వీనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా, కేయు రిజిస్ట్రార్ , ప్రొఫెసర్ రామచంద్రం , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె రాజేందర్ , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని, వాణిజ్యం శాస్త్ర విభాగం అధిపతి సారంగపాణి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు ,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ అధ్యాపకులు డాక్టర్ రాజు, డాక్టర్ సుమలత, సమత , సురేష్ ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వద్దు గుడ్డ సంచులే ముద్దు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జులై 3 :*

అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ బ్యాగులు వద్దు గుడ్డ సంచులు మరియు టిఫిన్ బాక్స్ లే ముద్దు" అనే అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం 90 మైక్రాన్ ల కన్నా తకు ౘవ మందం గల సింగల్ యూస్ ప్లాస్టిక్ బ్యాగ్స్ ను ఎప్పుడో బ్యాన్ చేసిందని కానీ, ఇప్పటికీ అవి చలామణిలో ఉన్నాయని, వాటి వల్ల పర్యావరణం ముఖ్యంగా భూమి,కాలువలు, చెరువులు, నదులు కలుషి తమవు తున్నాయని, అలాగే జంతువులకు కూడా తీవ్ర నష్టం వాటిల్లతుందని, దీనికోసం ప్రతి ఒక్కరూ విధిగా బట్ట సంచులు వాడాలని,




తద్వారా పర్యావరణ పరిరక్షణకు మేలు చేసినవారు అవుతారని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం నడుము బిగించాలని ముఖ్యంగా వాలంటీర్లను చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత , సంజీవ , నవీన్, సంధ్యారాణి ,రమాదేవి, శ్రీకాంత్, సీనియర్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## దొంగిలించిన ద్విచక్ర వాహనాలను బాధితులకు అప్పగించిన హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి

*జులై 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

దొంగిలించిన వాహనాలతో హనుమకొండ లో తిరిగితే పట్టుకొని దొంగిలించిన వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దొంగిలించబడిన 10 ద్విచక్రవాహనాలను సంబంధిత బాధితులకు గురువారం హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి అప్పగించారు. వరంగల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల ప్రకారం ,హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు రోజువారీ చేసే వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేయడం వలన 2024 డిసెంబర్ నెల నుంచి ఇప్పటివరకు దొంగిలించి నడుపుతున్న 10 మోటార్ సైకిళ్లను రికవరీ చేసి, వాటిని అసలు యజమానులకు ( బాధితులకు) గురువారం అప్పగించారు. అందులో భాగంగా గురువారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ రాయల ప్రభాకర్ రావు మహబూబాబాద్ కి చెందిన ద్విచక్రవాహనాన్ని అట్టి వాహన యజమానికి అందించడం జరిగింది. టిఎస్ 26 ఎఫ్ 2961 నంబర్ గల వాహనం దొంగిలించబడింది అని 2022 మే నెలలో మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదుచేయబడింది అని అన్నారు. ఇప్పటి వరకు అప్పగించిన 10 ద్విచక్ర వాహనాలలో,9 వాహనాల పై కరీంనగర్ 1టౌన్, కొండాపూర్,



సదాశివపేట, రాజన్నసిరిసిల్ల, ఆకివీడు (ఆంధ్రప్రదేశ్), ధర్మసాగర్, సుబేదారి, గోదావరిఖని, మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ల లో ఎఫ్ ఐ ఆర్ చేయబడింది. మరియొక వాహనం కాటారం (భూపాలపల్లి జిల్లా) కి సంబంధించినది. వాహనాల తో పాటు దొరికిన నేరస్తులను సంబంధిత పోలీస్ వారికి అప్పగించడం జరిగింది. హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో జరిగిన ఇట్టి కార్యక్రమానికి టి. సత్యనారాయణ ఏ సి పి ట్రాఫిక్ వరంగల్ , మరియు హనుమకొండ ట్రాఫిక్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయండి

*జులై 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:గురువారం హనుమకొండ రాంనగర్ లోని సుందరయ్య భవన్లో కిసాన్ సంయుక్త మోర్చా హనుమకొండ జిల్లా సమావేశం జరిగింది. దీనికి ఎన్ రెడ్డి హంసా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ప్రధాన వక్తగా ఏం చుక్కయ్య మాట్లాడుతూ జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో హనుమకొండ జిల్లాలోని యావత్ రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించాలని ఈ సమావేశం పిలుపును ఇచ్చినట్లు తెలిపారు. జులై 9 ఉదయం 11 గంటలకు కలెక్టర్ ఆఫీస్ కి చేరుకోవాలని, కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలు కాకుండా మతసామరస్యాన్ని దెబ్బతీస్తూ, మతాల మధ్యన విద్వేషపూరితమైన చిచ్చులు పెడుతుందని అన్నారు. చుక్కయ్య తన ప్రసంగంలో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్తలు అందించే విషయాల్ని నరేంద్ర మోడీ అమలు చేస్తున్నాడని చుక్కయ్య వివరించారు. పార్లమెంట్లో రైతు పండించిన పంటకు కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుని రుణ విముక్తి గావించాలని, రైతులకు ఎరువులు పురుగు మందులు ఇన్పుట్స్ పరికరాలు సబ్సిడీల రూపంలో ఇవ్వాలని, రైతాంగానికి హాని చేసే నూతన విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పెట్టుబడిదారులకు శక్తుల కట్టబెట్టే నూతన మార్కెట్ ముసాయిదాలు ఉపసంహరించుకోవాలని, ఢిల్లీ రైతాంగ పోరాటం సందర్భంగా రైతులతో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంట్స్ ని అమలు చేయాలని, కార్మిక వర్గానికి హాని చేసే లేబర్ కోడ్ న అమలులో నిలిపేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలన్న తదితర డిమాండ్లతో సమ్మె జరగనున్నట్లు వారు వివరించారు.. హంస రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నధని, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కార్పొరేట్ శక్తులకి వ్యవసాయ రంగాన్ని కట్టపెట్టే అటువంటి తప్పుడు విధానాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మోడీ విధానాలని దుయ్యబట్టారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సోమిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని వారు కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి ఉప్పలయ్య మాట్లాడుతూ కార్మిక వ్యతిరేకమైనటువంటి లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహ రించాలని, అంత వరకు ఈ పోరాటం ఆగదని వారికి కేంద్ర ప్రభుత్వాలు హెచ్చరించారు. ఈనెల 9న దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కార్మికులు కర్షకులు సమ్మెలో పాల్గొంటున్నారని వారు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లకీర్తి ఓదేలు, వో. రాజయ్య, వీరయ్య, , బోట్ల కుమార్, ఏ ఐ సి టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద భద్రయ్య, ఎమ్మెస్ రావు, ఏ ఐ వై డి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి, జి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి కే లింగయ్య. పిఎన్ఎం జిల్లా నాయకులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.







## అభయ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జులై 3 :జులై 3,*



గురువారం రోజున అభయ లయన్స్ క్లబ్ ద్వారా స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ జూలైవాడ లో 50 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులను బహుకరించడం జరిగిం ది.ఈ కార్యక్రమ స్పాన్సరర్స్ లయన్ ఈటూరి అజయ కుమార్ మరియు రేణుక.ఈ కార్యక్రమంలో అభయ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ అజయకుమార్, సెక్రటరీ లయన్ వెంకటరమణ, ట్రెజరర్ లయన్ లక్ష్మన్ సుధాకర్, క్లబ్ సభ్యులు మాలతి, సుమతి, కిరణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆర్థిక పురోగతి వైపు పయనించాలి

*హసన్ పర్తి, జులై 3, ప్రభాతవార్త*

.యువత హార్దిక పురోగతివైపు అడుగులు వేసి అభివృద్ధి మా ర్గంలో పయనించాలని జాతీయ మాల మహానాడు బాబ ఎరావు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట రవి,దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. గురువారం హసన్ పర్తి మండలంలోని దేవన్నపేట గ్రామంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ చికెన్ సెంటర్ ను ప్రజాసంఘాల నాయకులు రిబ్బన్ కట్ చేసి అంబేద్కర్ చిత్రపటం సాక్షి గా ప్రారంభించారు.ఆర్థికంగా ఎదగడంతోపాటు సామాజిక స్పృహతో,అసమానతలు,దురాగతాల మీద పోరాడుతూ సమ సమాజానికి తమవంతగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్, జే ఎం ఎం జిల్లా అధ్యక్షుడు అంకెశ్వరపు రామచందర్ రావు, మాజీ సర్పంచ్ చుంచు రవి,పిఎసిఎస్ డైరెక్టర్ చుంచు విజేందర్, డివియంసి సభ్యులు సింగారపు రవి ప్తసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సందెల రవిందర్,జిల్లా యూత్ నాయకులు అవుల పవన్,సీనియర్ నాయకులు కలకోటి సుధాకర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూరం వాసు, నేరెళ్ల బస్వారెడ్డి,ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్కళాకారుడు గోల్కొండ బుచ్చన్న, న్యాయవాది బచ్చలకూర సారంగపాణి, డిబిఎఫ్ 65 వ డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి కిరణ్,నాయకులుమొలుగు క్రిష్ణ,సుంద ర్,సదానం దం,అనిల్, మోహన్,స ంపత్,,క్రాంతి,సంతోష్,మహేష్,ప్రశాంత్,రావణ్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన పింగిలి



*హసన్ పర్తి, జులై 3, ప్రభాతవార్త.*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని వంగపహాడ్ కు చెందిన చాత్రేవుల సురేష్ కు శుక్రవారం కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పెంగిలి వెంకట్రాం నరసింహారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశాడు. వంగపాడు గ్రామానికి చెందిన గ్రామ యువకుడైన చాత్రేవుల. సురేష్ అనే వ్యక్తి సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది సురేష్ కు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వారి ఇంటి వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగపాడు పి ఎ సి ఎస్ చైర్మన్ రాజేష్ గౌడ్ ,గ్రామ అధ్యక్షుడు రఘు, మాజీ సర్పంచ్ భగత్ ,మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు

# రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలంబాట

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఇందులో వంగిన పోల్ లను, లూజ్ లైన్ లను సరిచేస్తున్నామని, మధ్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని భూపాలపల్లి సర్కిల్ సేఫ్టీ ఆఫీసర్, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఇప్పటివరకు పొలంబాట కార్యక్రమం ద్వారా 351 వంగిన పోల్లు, లూజ్ లైన్లు 134. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు36 మార్చినామని తెలిపినారు. రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామనీ,వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందన్నారు. రైతులకు విద్యుత్ ప్రమాదల పట్ల అవగహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యుత్ పట్ల జాగ్రత్త గా ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కరెంటు మోటార్లను కానీ, పైపులను కాని, ఫుట్ వాల్వు లను కాని ఏమరపాటుతో తాక కూడదన్నారు. వ్యవసాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెనన్నారు.విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని తెలిపారు.అలాగే దీనితో పాటుగా విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా మెరుగైన సరపరా అందించడానికి వ్యవసాయ పంపు సెట్లకు, కెపాసిటర్లు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని అన్నారు. కెపాసిటర్లు పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని, లో వోల్టేజి సమస్య ఉండదని అన్నారు.కెపాసిటర్లు అమర్చడం వలన రియాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫాక్టర్ మెరుగు పడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. ఒకవేళ ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయితే వ్యవసాయ దారులు వెంటనే 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ అన్నారు. ఆ పిర్యాదు సమాచారం వెంటనే వెబ్ అప్లికేషన్ ద్వారా సంబంధిత అధికారి మొబైల్ యాప్ కి వెళ్తుందని,సదరు అధికారి ఆ ట్రాన్స్ఫార్మర్ ను చెక్ చేసి ఫెయిల్ అయ్యిందని నిర్ధారించుకొని వెంటనే పెయిల్ అయ్యిందని యాప్ లో నమోదుచేస్తే సంబందిత ఎస్ పి యం రోడ్ అధికారికి ఆ సమాచారం వెళ్తుందని,ఆ ఏర్వాత ఎస్ పి ఎం ఏఈ అధికారి వెంటనే మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ఆ అధికారికి ట్రాన్స్ఫార్మర్ ను తీసుకు వెళ్ళవలసిందిగా సమాచారం యాప్ లో నమోదు చేయడంతో ఆ సమాచారం వెళ్తుందన్నారు. ఆ ట్రాన్స్ఫార్మర్ ను ఫెయిల్ అయిన చోట ఏర్పాటు చేయడంతో ఫిర్యాదు చేసిన రైతుకు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెసేజ్ వెళ్తుంది ఇలా త్వరిత గతిన ట్రాన్స్ఫార్మర్ లను మార్చడం వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రక్రియలో ఒక వేళ 48 గంటలు దాటి ఆలస్యం జరుగుతుందని గుర్తిస్తే పై అధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరిగేటట్లు చేస్తారని అన్నారు.రైతులందరూ తప్పకుండ 1912 కి ఫోన్ చేసి తమ సమస్యను తెలపాలని కోరుతున్నారు...రైతులు, వినియోగ దారులు విద్యుత్ శాఖకు తెలపకుండా స్వయంగా కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, కాబట్టి 24/7 అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించి పనులను చేసుకోవాలని కోరుతున్నారు.

# యూనివర్సిటీ భూములను జోలికొస్తే ఖబర్దార్

రిజిస్ట్రార్ చాంబర్లో విద్యార్థి సంఘాల ధర్నా

విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి

కెయూ పోలీస్ స్టేషన్ కీ తరలింపు.

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకోం




**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4, ప్రభాతవార్త :** కాకతీయ యూనివర్సిటీ భూములను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి గత నెల 17వ తారీఖున యూని వర్సిటీ పాలకమండలి 15 ఎకరాల భూములను కేటాయించి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు కాకతీయ యూనివర్సిటీలోని వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ఛాంబర్ లో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆమోదం తెలిపిన పాలకమండలి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఇప్పటికే కబ్జా ఆయన యూని వర్సిటీ భూములను స్వాధీనం చేసుకొని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని యూనివర్సిటీ భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గత సమావేశంలోనే సంఘ నాయకులు యూనివర్సిటీ భూముల్లో నిర్మించద్దని కోరారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రభుత్వ స్థలం లోనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పాలకమండలి భూములు కేటాయించే ఎక్కడిదాని ప్రశ్నించారు. యూనివర్సిటీ అధికారులు తమ నిర్ణయాన్ని తీసుకోకపోతే ఈ నెల 7న జరిగే కాన్వకేషన్ అడ్డుకుంటామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే ఒక వర్గమును తయారుచేసి యూనివర్సిటీ భూములలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను పెట్టేలా తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి చేరవేస్తూ యూనివర్సిటీ భూములను కుట్రలో భాగంగానే ఈ ప్రయత్నన్ని ఖచ్చితంగా అడ్డుకుంటామని అన్నారు. రిజిస్ట్రార్ చాంబర్లను శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కు తరలించడని విద్యా ర్థులు, మేధావులు, ప్రజాసంఘాల నేతలు ఖండించాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, కో కన్వినర్ మున్నా గణేష్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్, నాయకులు వీరాస్వామి, పస్తం అనిల్, కొత్తూరి రోహిత్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి మరి మహేష్, ఎఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధు, సురేష్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు సాయి, యూనివర్సిటీ కన్వినర్ అన్నమయ్య, ధర్మ, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల పై చిన్న చూపేందుకు

సిపిఐఎం మండల కార్యదర్శి గ్యానం వాసు

గిరిజన గ్రామాలకు బస్సులు నడపాలి..

ప్రధాన రహదారిపై సిపిఐ ఎం ఆధ్వర్యంలో రాస్తారోకో..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త** గిరిజన గ్రామాల పై ప్రభుత్వం చిన్న చూపు ఎందుకని సిపిఐఎం మండల కార్యదర్శి గ్యానం వాసు ప్రశ్నించారు. గిరిజన గ్రామాలకు బస్సులు సరిగా నడవక ఉద్యోగస్తులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఏదిర వరకు బస్సు సౌకర్యం కల్పించాలని భద్రాచలం వెంకటాపురం ప్రధాన రహదారి కంకల వాగు వద్ద సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడారు.యాకన్న గూడెం వద్ద రాళ్ళవాగు వంతెన గడ్డర్ కుంగిపోయి నెలలు గడుస్తున్న వంతెన పనులు పూర్తి చేయకపోవడంతో గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్రిడ్జి నిర్మాణం త్వరగతిన చేపట్టకుండా బ్రిడ్జి పక్క నుండి అధికారులు తాత్కాలిక ఆ రహదారి ఏర్పాటు చేశారన్నారు. రహదారి చిన్నపాటి వర్షానికి భద్రాద్రి జిల్లా చర్ల మండలం నుంచి వస్తున్న ఇసుక లారీల కారణంగా బురదమయం అవుతుందని అన్నారు. ఈ కారణంతో భద్రాచలం డిపో నుంచి వెంకటాపురం వాజేడు మండలాలకు నడుస్తున్న ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేస్తున్నారన్నారు. దాని కారణంగా ఎదుర నుంచి వాజేడు జూనియర్ కాలేజీకి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.



అదేవిధంగా వెంకటాపురం మండలం నుంచి ఎదిర వరకు ప్రతిరోజు గిరిజన గ్రామాల్లో విధులకు వెళ్లే ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గంటకు పైగా రాస్తారోకో నిర్వహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. సంఘటన ప్రాంతానికి చేరుకున్న ఎస్సై తిరుపతి రావు వారికి నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడిన ఎస్సై వరంగల్ డిపో నుంచి వెంకటాపురం వస్తున్న బస్సులు నైన ఏదిర వరకు పొడిగిం చేల చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ కు వివరించారు. స్పందించిన డిపో మేనేజర్ రెండు రోజుల్లో బస్సులను నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి, చిట్టెం ఆదినారాయణ, కోకిల మాణిక్యం, బంటు పోషాలు , బోగట సాంబి ,దర్రా ఆనంద్, మేస్త్రి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## జాతీయస్థాయి ఎన్నికల బూత్ లెవల్ అధికారులకి శిక్షణ.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



జాతీయస్థాయి ఎన్నికల బూత్ లెవెల్ అధికారుల శిక్షణ కార్యక్రమం ములుగు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు మండలంలోని 59 బూత్ లెవెల్ అధికారులు ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు తమ విధులను ఏ విధంగా నిర్వహించాలి,ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అధికారులు తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ములుగు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎన్.వెంకటేష్, తాసిల్దార్ విజయభాస్కర్, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ ఎం.నితీష్, మాస్టర్ ట్రైనర్ జీ తిరుపతి, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ వి.మనోహర్, ఐటీ సపోర్ట్ శివ సాయిరాం, డిఇఓ రాజు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## జీవుల మనుగడకు మొక్కలే ప్రాణాధారం

ఇంటింటా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వెంకటాపూర్ ఎంపీ ఓ శ్రీనివాస్ ఎస్సై చల్ల రాజు, ఏపీవో రాజు



**ములుగు, జులై 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం విజయవంతం చేయాలని వెంకటాపూర్ మండల పరిషత్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్సై చల్ల రాజు అన్నారు. లక్ష్మీ మ్రదేవి పేట పాఠశాల ఆవరణలో కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు ఎంతో దోహదపడుతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఇంటింటా మొక్కలు నాటాలని వారు పిలుపునిచ్చారు. మొక్కల యొక్క ఆవశ్యకతను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వివరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, రవి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ కారు పోతుల యాదగిరి, కొండ తిరుపతి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, యువజన సంఘం నాయకులు కట్టెకోళ్ల వెంకటేష్, రెవెన్యూ అధికారి అలుగోజు శ్రీకాంత్, స్థానిక ఉపాధ్యాయులు, కలాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సర్వర్ అహ్మద్, పెండ్యాల సలేంద్రం, బండి సురేష్, కొండ్ల కృష్ణమూర్తి, సుధాకర్, దీప్తి, రామకృష్ణ, శ్రీనివాస్, సోనాలిక శ్రీ, సాంబయ్య, పద్మ, స్వర్ణలత, గ్రామపంచాయతీ సిబ్బంది రామకృష్ణ, తిరుపతి, రమాదేవి, మొగిలి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ రాస్తారోకో

**ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**
**మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతిని అడ్డుకున్న పోలీసులు**
**మృతుని కుటుంబాన్ని పరామర్శించదానికి వెళ్లకుండా అడ్డుకోవడంపై ఆగ్రహం**
**చుక్కా రమేష్ మృతికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలి**
**మాజీ జెడ్పీ చైర్ పర్సన్ నాగ జ్యోతి**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న చుక్కా రమేష్ మృతికి కాంగ్రెస్ పార్టీ పూర్తి బాధ్యత వహించాలని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ ,మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు మృతుని కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళుతున్న క్రమంలో మండల కేంద్రంలోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు దీంతో మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో అన్యాయాన్ని ప్రశ్నిస్తూ నిజమైన అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వాలని సోషల్ మీడియాలో ప్రశ్నించిన చుక్కా రమేష్ ను కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరించడంతో మనస్థాపనికి గురై అయి ఆత్మహత్య చేసుకున్నడానే విష యం తెలుసుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న క్రమంలో ఏటూరు నాగారం లో పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్యఅని అర్హులకు, పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులు చేయడం, ఆత్మహత్య చేసుకునే విధంగా మానసికంగా భయ భ్రాంతులకు గురిచేయడం ములుగు జిల్లాలో పరిపాటిగా మారిందని అన్నారు ఇప్పటికైనా ప్రశ్నిస్తున్న వారిపై భౌతికదాడులకు పాల్పడుతూ ,వారిని బెదిరించి మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులపై జిల్లా ఎస్పీ , జిల్లా కలెక్టర్ , కఠినమైన చర్యలు తీసుకోవాలని దీనికి పూర్తి బాధ్యత జిల్లా మంత్రి సీతక్క వహిస్తూ ఇట్టి చర్యలకు పాల్పడే పార్టీ నాయకులను పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీలోని దాడులకు గురి అవుతున్న వారికి, మరియు మృతుల కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ ఎల్లవేళల అండగా ఉంటుంక్కదని అన్నారు పోలీస్ శాఖ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నిందితులు ఎంతటి వారైనా ఏ స్థాయిలో ఉన్న శిక్షి ంచాలని డిమాండ్ చేశారు,మరణించిన బాధిత కుటుంబా నికి పక్క ఇల్లు, తో పాటుగా 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షులు, గడదాసు సునీల్ కుమార్ , సీనియర్ నాయకులుతుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు,దన్నపునేని కిరణ్, సప్పిడి రామ్ నరసయ్య,గండేపల్లి నర్స య్యా, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, తురం పద్మ, వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరామ్, మెరుగు వెంకటేశ్వర్లు, బాసాని శేఖర్, పర్వతాల ఎల్లయ్య, వావిలాల రామ్ నర్స య్యా, తాళ్ల పెల్లి మోహన్, బట్టు రమేష్, నూతి రమేష్, వావిలాల కిషోర్, చందా లక్షీ మ్మనారాయణ, ఈసం స్వరూప, తదితరులు పాల్గొన్నారు

# రమేష్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**రమేష్ మృతి పై విచారణ జరపాలి..**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఇందిరమ్మ ఇల్లు రాలేదని సోషల్ మీడియాలో పెట్టిన రమేష్ సెల్ ఫోన్ తీసుకోవడం వలన భయభ్రాంతులకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డ రమేష్ మృతి పై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పొదిల్ల చిట్టిబాబు పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ ఆత్మహత్య పట్ల సమగ్ర విచారణ జరిపించాలంటూ చల్వాయి గ్రామంలో జాతీయ రహదారిపై ఆందోళన చేసిన మృతుని కుటుంబ సభ్యులకు బంధువు లకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపినట్లు మల్లారెడ్డి చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ఆందోళనలో భాగస్వాము లయ్యారు. పెద కుటుంబంలో జన్మించిన రమేష్ ఇందిరమ్మ ఇల్లు అర్హులకు రావాలని, సోషల్ మీడియాలో పెట్టడం పట్ల కొంతమంది అతన్ని వేధించిన వారిని గుర్తించి శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. దీని వెనుక ఉన్న రాజకీయ పెద్దలను విచారించాలని,అదేవిధంగా అతని సెల్ఫోన్ తీసుకుపోయి బెదిరింపులకు గురిచేసిన పోలీస్ అధికారులపై విచారణ జరిపించాలని అదేవిధంగా సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీస్ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని లేనట్లయితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఇప్పటికే మండలంలో ఇటువంటి ఘటనలు అనేకం జరిగాయని ఏకపక్ష విధానాన్ని పోలీసులు అవలంబిస్తున్నారని వారు ఆరోపించారు.ఇందిరమ్మ గృహాల మంజూరు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు తీసుకొని అనర్హులకు ఇచ్చి అర్హులను పక్కకు పెట్టారని వారు ఆరోపించారు.ఇప్పటికే మండలంలో అనేక గ్రామాల్లో ఇటువంటి ఘటనలు జరుగుతున్న ప్రభుత్వ అధికారులు పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తూ అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై సామాన్య ప్రజలకు ఇంద్రమ్మ ఇల్లు దక్కకుండా చేస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్లల్లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని లేనట్లయితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు గుండు రామస్వామి మోటం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా రవాణా చేస్తున్న ఆటో పట్టి వేత

**ఇద్దరు వ్యక్తులు అరెస్టు**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త:** గుడుంబా ఆటోలో తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీస్ లకు చిక్కారు.పోలీస్ లు తెలిపిన వివరాలు... మండల కేంద్రంలో స్థానిక ఎస్సై లు కె తిరుపతి రావు,తిరుపతి రెడ్డి, సాయి కృష్ణ, పోలీస్ సిబ్బంది సహాయంతో గురువారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీ నిర్వహిస్తుండగా రెండు వాహనాలు హీరో సిటి ఢిలక్స్ బైక్, నంబర్ టిఎస్ 25బి6877అనే బైక్, మరొకటి బజాజ్ ఆటో, నంబర్ టిఎస్ 03యూఏ 9681, ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద 360 లీటర్లు గుడుంబా దొరికినట్లు తెలిపారు. దాని విలువ 1,44,000/ రూపాయలు ఉంటుందని అన్నారు. ఆటోని ,బైక్ ని కార్యాలయానికి తరలించి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని అన్నారు. వారి వివరాలు 1) కన్నిబోయిన మల్లేష్ తండ్రి వెంకయ్య వయసు :(40) కులం :యాదవ్, గ్రామం గొల్ల గూడెం, వెంకటాపురం మండలం, 2)నిమ్మల మనోజ్ తండ్రి బాబు, వయసు (26) కులం యాదవ్, వృత్తి ఆటో డ్రైవర్, గ్రామం కమలాపురం, మంగపేట మండలం.ఈ వ్యక్తులు గుడుంబా చతీష్ ఘడ్ నుండి వెంకటాపురం తరలిస్తుండగా పట్టు కున్నామని తెలిపారు. మండలంలో ఎవరైనా నిషేధిత గుడుంబా అమ్మిన, తయారు చేసిన, వారికీ సహాయం చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# ఏటూరునాగారం వార్త

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**..ఖండించిన బిఅర్ఎస్ పార్టీ**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం), ప్రభాతవార్త.**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. గోవిందరావుపేట మండలం లోని చలవాయి గ్రామంలో ఆత్మ హత్య చేసుకున్న చుక్క రమేష్ కుటుంబాన్ని పరామర్శించెందుకు బయలుదేరిన బి ఆర్ ఏస్ నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ చేసారు. బి ఆర్ ఏస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు తో పాటు పార్టీ సీనియర్ నాయకులు వేల్పూరి లక్షి మ్మ నారాయణ, ముడుంబా శ్రీనివాస్ ,జాగరా శివాజీ యాదవ్ , యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని ,సాయి సాధనపల్లి చిట్టిబాబు తదితరులు ఉన్నారు.అరెస్టులను ఖండించిన బిఅర్ఎస్..ఈ అరాచక ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర గోస పడుతున్నారని బిఅర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు అన్నారు.ఈ ప్రభుత్వ నిర్బంధ విధానాలను ప్రజల్లోకి తీసుక వెళ్లి స్థానిక సంస్థల్లో బుద్ధి చెప్పుతామన్నారు.ఈ నిరంకుశ విధానాన్ని బిఅర్ఎస్ పార్టీ ఖండిస్తుందన్నారు.

## మల్లికార్జున్ ఖర్గే సభను విజయవంతం చేయాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి**



**ములుగు, జులై 3, ప్రభాతవార్త :** ఈనెల 4న అంటే శుక్రవారం రోజున గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎల్బి స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభను గ్రామస్థాయి మరియు డివిజన్ స్థాయి కార్యకర్తలతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఎఐసిసి అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని ములుగు జిల్లాలోని అన్ని మండలాల మరియు గ్రామాల నాయకులకు మరియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విచ్చేస్తున్న సభను విజయవంతం చేయాలి

**వెంకటాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్**



**ములుగు, జూలై 3, ప్రభాతవార్త** :ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సభను విజయవంతం చేయాలని వెంకటాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్ పిలుపు నిచ్చారు. గురువారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 4న గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఎల్బి స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభను గ్రామస్థాయి,డివిజన్ స్థాయి కార్యకర్తలతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతోనిర్వహించ తలపెట్టిన సభకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని అన్నారు. సభను విజయవంతం చేయాలని ములుగు జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల నాయకులకు పిలుపునిచ్చారు.

## వార్త ఎఫెక్ట్

### జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బదిలీ

### కంప్యూటర్ ఆపరేటర్ పై చర్యకు రంగం సిద్ధం

### కమిషనర్ సూచనల మేరకు కొనసాగుతున్న విచారణ

**భూపాలపల్లి, జూలై 03, ప్రభాతవార్త**

పౌరసరఫరాల శాఖలో కంప్యూటర్ ఆపరేటర్ ఇష్టా రాజ్యం అనే శీర్షిక ఈనెల 1న వార్త తెలుగు జాతీయ దినపత్రికలో కథనం వెలువడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌరసరఫరాల శాఖలో గత కొంతకాలంగా జరుగుతున్న అక్రమాలపై వార్తా కథనం ప్రచురితం కాగా స్పందించిన ఆ శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ విచారణ చేపట్టారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ రాష్ట్రంలోని పలువురు పౌరసరఫరాల శాఖ అధికారులను బదిలీ చేస్తూ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి జిల్లాకు నిర్మల్ జిల్లాలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని మూడుసార్లు సస్పెండ్ అయిన ఆ అధికారిని ఇక్కడికి బదిలీ చేయడం పలు ఆరోపణలకు తావిస్తున్నది. ఇది ఇలా ఉండగా జిల్లా పౌర సరఫరాల శాఖలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న ఉద్యోగిపై ఆ శాఖ కమిషనర్ దర్యాప్తుకు ఆదేశాలు ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. త్వరలో అతనిపై సస్పెన్షన్ పడే అవకాశం ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు.

## ప్రైవేటు విద్యా సంస్థల ఫీజు దందాపై స్పందించని ఎంఈవో

**నర్సంపేట, జూలై 3, ప్రభాతవార్త**



ప్రైవేటు విద్యా సంస్థల ఫీజు దందాపై స్పందించని ఎంఈవోను వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఆర్డీవోకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఫీజుల దోపిడి కొనసాగిస్తున్న అనుమతి లేకుండా పుస్తకాలు అమ్ముతున్న స్థానిక ఎంఈవో ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమేఖ్య నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కల్లపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు తీరనున్న ప్రయాణ ఇబ్బందులు

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, జూలై 3, ప్రభాతవార్త**

బీటీ రోడ్ల నిర్మాణంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రయాణ ఇబ్బందులు తీరనున్నాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం ఆయన మహేశ్వరం నుండి కోనాపురం రోడ్డుపై గురిజాల వద్ద మూడు కోట్ల 20లక్షల వ్యయంతో నిర్మించనున్న వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా నిర్మించనున్న రోడ్లు, వంతెనలతో ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయని, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు

### -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, జూలై 3, ప్రభాతవార్త**

రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధిపై ప్రజలు నిలదీస్తారనే భయంతోనే ఆర్భాటపు పథకాలు, హామీలు నెరవేరుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి కోసం నిధులు మంజూరి చేస్తే దొంగ జీవోలు అన్న ఎమ్మెల్యే ఇప్పుడు హడావుడి ప్రారంభోత్సవాలు చేస్తున్నాడన్నారు. ఎన్నికల జిమ్మిక్కుల కోసమే కాంగ్రెస్ నాయకులు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు చేపడుతున్నారన్నారు. అభివృద్ధి అంటే లాభం



వచ్చే పనులు కాకుండా అసంపూర్తిగా ఉన్న పనులను కూడా పూర్తి చేయాలన్నారు. తండాలకు గ్రామ పంచాయతీలకు తాను తీసుకొచ్చిన పనులను రద్దు చేసిన ఎమ్మెల్యే తిరిగి ఆ పనులనే కొనసాగిస్తున్నాడన్నారు. గోదావరి నీటిని మాదన్నపేట చెరువుతో అనుసంధానం చేసి ఈ ప్రాంత రైతుల వ్యవసాయ అభివృద్ధికి కృషి చేశాడన్నారు. పేద ప్రజల వైద్యం, విద్య కోసం మెడికల్ కళాశాలను జిల్లా ఆసుపత్రిని మంజూరి చేయించాడన్నారు. మెడికల్ కళాశాలలో ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు దందాలు చేస్తున్నారన్నారు. రైతులకు, మహిళలకు వృద్ధులకు బాకీ ఉన్న సొమ్మును చెల్లించాకే ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడుగాలన్నారు. గత ఎన్నికల్లో తన కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను నాయకున్ని రానున్న ఎన్నికల్లో గెలిపించే బాధ్యత నాదేనన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలలో ప్రజలు నిలదీయాలన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, మాజీ ఎంపిపి, జడ్పిటిసి, మండల కార్యదర్శి, క్లస్టర్ బాద్యులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

**నర్సంపేట, జూలై 3, ప్రభాతవార్త**



పట్టణంలో ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారుడు గుండెబోయిన కొమురయ్య కుటుంబ సభ్యులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం పరామర్శించి ఆయన మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సభ్యులు రాయిడి రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి మాజీ కౌన్సిలర్ బండల శ్రీనివాస్; మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, దేవుడు సదానందం, గంప రాజేశ్వర్‌రావు, సతీష్, బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య, పైసా ప్రవీణ్, 11వ వార్డు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య సురేష్ లాల్‌కు అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 3 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ సోషల్ సైన్స్ డీన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య బి.సురేష్‌లాల్‌కు అధ్యాపకులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆచార్య సురేష్‌లాల్ సోషల్ సైన్స్ డీన్‌తోపాటు ఆర్ట్స్ డీన్‌గా పనిచేస్తున్నారు. ఆచార్య సురేష్‌లాల్‌కు డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, డాక్టర్ వీరేందర్ రాజు తదితరులు అభినందనలు తెలిపారు.



# యూనివర్శిటీ భూముల జోలికివస్తే ఖబర్దార్

### - రిజిస్ట్రార్ చాంబర్‌లో విద్యార్థిసంఘాల ధర్నా

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 3 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ భూములను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి గత నెల 17వ తారీఖున యూనివర్సిటీ పాలకమండలి 15ఎకరాల భూములను కేటాయించి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం కాకతీయ యూనివర్సిటీలోని వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ఛాంబర్‌లో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆమోదం తెలిపిన పాలకమండలి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఇప్పటికే కబ్జా ఆయన యూనివర్సిటీ భూములను స్వాధీనం చేసుకొని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని యూనివర్సిటీ భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గత




సమావేశంలోనే సంఘ నాయకులు యూనివర్సిటీ భూముల్లో నిర్మించద్దని కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రభుత్వ స్థలంలోనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పాలకమండలి భూములు కేటాయించే ఎక్కడిదాని ప్రశ్నించారు. యూనివర్సిటీ అధికారులు తమ నిర్ణయాన్ని తీసుకోకపోతే ఈనెల 7న జరిగే కాన్వకేషన్ అడ్డుకుంటామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే ఒక వర్గంను తయారుచేసి యూనివర్సిటీ భూములలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను పెట్టేలా తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి చేరవేస్తూ యూనివర్సిటీ భూములను కుట్రలో భాగంగానే ఈ ప్రయత్నన్ని ఖచ్చితంగా అడ్డుకుంటామని అన్నారు. రిజిస్ట్రార్ చాంబర్లను శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని విద్యార్థులు, మేధావులు, ప్రజాసంఘాల నేతలు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, డిఎస్‌ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, కో కన్వీనర్ మున్నా గణేష్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్, నాయకులు వీరాస్వామి, పస్తం అనిల్, కొత్తూరి రోహిత్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి మరి మహేష్, ఎఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధు, సురేష్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు సాయి, యూనివర్సిటీ కన్వీనర్ అన్నమయ్య, ధర్మ, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదవ రోజుకు చేరిన శ్రీ భద్రకాళి శాకాంబరీ ఉత్సవాలు

## ఉగ్ర ప్రభగా అమ్మవారు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. బుధవారం తిథి అష్టమి జ్యోతిశ్శాస్త్రం ప్రకారం ఈ తిథికి అధిదేవుడు శంకరుడు. అట్లాగే దశమహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి అష్టమికి అధిదేవత ఉగ్రప్రభా, షోడశీ క్రమానుసారం త్వరితామాత నిత్యా ఉదయం గరౌ 0400లకు నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి "ఉగ్రప్రభా" గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని "త్వరితామాత" గాను అంకరించి పూజారాధనలు నిర్వహించారు. అమ్మవారి విభూతియైన ఈ ఉగ్రప్రభా మాతకే ప్రత్యంగిరా అను నామాంతరం కూడా ఉంది. ప్రళయకాలమునందలి అగ్నితో సమములగు శరీరకాంతులతో ప్రకృతిని, ప్రాణికోటిని బాధించే శక్తులను ఈ మాత నుండి ప్రజ్వల్లిల్లే ప్రళయకాలాగ్ని వంటి జ్వాలలు సంహరిస్తాయి. పాడిపంటలకు కీడు తలపెట్టు అసురీశక్తులను నశింపజేస్తుంది. జన్మజన్మాంతరములనుండి సంక్రమించిన పాపం వల్ల భూతగణముచే పీడింపబడుచున్న జీవుల పాపమును నశింపజేసి



మనుష్యులను పీడిస్తున్న అసురీ శక్తులను దూరం చేసి కాళికా భక్తులకు వరాలిస్తుంది ఈ మాత సకల విధముల అభయమును ప్రసాదించి భక్తుల మనోరథములీడేరుస్తుందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. బుధవారం దేవాలయములో శాకంభరీ రోజున జరుపవలసిన ఏర్పాట్ల నిమిత్తం అత్యవసర సమావేశము ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న ఒరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగ్ సతీష్, మోతుకూరి మయూరిరామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, పాలడుగు అంజనేయులు, కారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, ఈ.ఓ శ్రీమతి శేషభారతి మట్వాడ సి.ఐ శ్రీ గోపి, ట్రాఫిక్ ఎస్.ఐ శ్రీ సాయికిరణ్ నేతృత్వంలో శాకంభరీ రోజున ఆలయమునకు విచ్చేయు భక్తులకు క్యూలైన్లు, మంచినీటి వసతి మరియు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జరుపవలసిన ఏర్పాట్లు చర్చించి దేవాలయమును పరిశీలించారు. గత సంవత్సరం ఉత్సవాలలో చిన్నచిన్న లోటుపాట్లు ఈ సంవత్సరం జరుగకుండా వాటర్ ప్రూఫ్ పెండాల్స్ మరియు ఎక్జి క్యూ లైన్లు ఏర్పాట్లు మరియు భక్తులకు ఉచితముగా ప్రసాదములు, వాటర్బాటిల్స్, బాదంమిల్క్ మరియు మజ్జిగ పంపిణీ చేయుటకు నిర్ణయించారు. మరియు ప్రసాద విక్రయ కౌంటర్లు కూడా అదనముగా ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. ఈ నెల 10వ తారీకు శాకంభరీ రోజున అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తులు అమ్మవారి అర్టు అనగా పాలిటెక్నిక్ ప్రక్కగా ప్రవేశించి దర్శనం అనంతరం కాపువాడ మీదుగా వెళ్ళుటకు వన్వ ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. కావున భక్తులు గమనించగలరు. అనంతరం దేవాలయములో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా దేవాలయ ఈఓ మరియు ధర్మకర్తలు ఉసిరి, మందార మరియు వివిధ పూల మొక్కలు నాటడం జరిగింది.

# బూత్ లెవెల్ అధికారులు బాధ్యత గా విధులు నిర్వహించాలి

## బల్దియా కమిషనర్,రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్ పాయ్

## బూత్ లెవెల్ అధికారులకు జాతీయ శిక్షణ అవగాహన కార్యక్రమం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

బూత్ లెవెల్ అధికారులు బాధ్యత గా విధులు నిర్వహించాలని బల్దియా కమిషనర్/106 వరంగల్ (తూర్పు) నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్ పాయ్ అన్నారు. 106 వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని బూత్ స్థాయి ఆఫీసర్ల కు వరంగల్ ఐ ఎం ఏ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణ అవగాహన కార్యక్రమంలో ఆర్ ఓ పాల్గొని సమర్థవంతంగా



నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా బూత్ లెవెల్ అధికారులకు ప్రతి రోజు 50 మంది చొప్పున ఒరియంటేషన్ ప్రోగ్రామ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమంలో భాగంగా ఓటర్ లిస్ట్ లో ఎలాంటి పొరపాట్లు తప్పులు లేకుండా పకడ్బందీగా తయారు చేయడానికి బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంట్లో 18 సం.లు నిండిన యువతి యువకులతో పాటు చనిపోయిన వారు ఎవరైనా ఉంటే వారి వివరాలను నమోదు చేయాలని తప్పులు లేని ఓటరు జాబితా తయారీ లక్ష్యంగా బూత్ లెవెల్ అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఓటు నమోదు, తొలగింపు అనునది బి ఎల్ ఓ లు విచారణ తర్వాతే చేపట్టాలని తద్వారా ఎలాంటి తప్పు జరగడానికి ఆస్కారం ఉండదని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్ ఎన్నికల డి టి సుబాన్ మాస్టర్ ట్రేని సందీప్ తో పాటు శిక్షకులు కనకయ్య నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ ల వెరిఫికేషన్ ప్రక్రియ ను పకడ్బందీగా నిర్వహించండి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

రేషన్ కార్డ్ ల వెరిఫికేషన్ ప్రక్రియ ను పకడ్బందీగా నిర్వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్లో రేషన్ కార్డ్ వెరిఫికేషన్ అధికారులు, ఆర్ ఐ లు, ఆర్ ఓ లతో రేషన్ కార్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పురోగతిని కమిషనర్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో వరంగల్ జిల్లా కు సంబంధించి కొత్త రేషన్ కార్డుల కోసం 12,200 దరఖాస్తులు, హనుమకొండ జిల్లా కు సంబంధించి 16,700 కొత్త రేషన్ కార్డు ల కోసం దరఖాస్తులు రావడం జరిగిందని, వరంగల్ జిల్లా పరిధిలో ఇప్పటికే 50!! వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిందని, మిగతా దరఖాస్తుల వెరిఫికేషన్



ప్రక్రియను ఈనెల 10 లోగా పూర్తి చేయాలని, ఇందుకోసం వెరిఫికేషన్ అధికారులు ఉదయం నుండి క్షేత్రస్థాయిలో పని చేయాలని వీటితో సమాంతరంగా ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ఇవ్వడం తో పాటు రెగ్యులర్ విధులను కూడా నిర్వహించాలని అన్నారు. ఆర్ ఓ లు ఆర్ ఐ లు నిరంతరం ఇట్టి ప్రక్రియను పర్యవేక్షి ంచాలని ఏవైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైతే డి ఎస్ డి ఓ సాంకేతిక సిబ్బంది సహకారంతో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, డిప్యూటీ కమిషనర్లు జి, రవీందర్ ప్రసన్న రాణి ఆర్ ఓ లు యూసుఫొద్దిన్ షహజాది బేగం టి ఎం సి రమేష్ కమ్యూనిటీ ఆర్గనైజర్ లు తదితరులు పాల్గొన్నారు




# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న మామిండ్ల ప్రభుత్వ పాఠశాల

## విద్యార్థులకు అండగా నిలుస్తున్న కార్పొరేటర్ రాజు




వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచి వారి భవిష్యత్తు బంగారు బాటలు వేస్తున్నాడు. బుధవారం స్థానిక న్యూ శాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఇటీవల పదవ తరగతి పాసై మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు (17 మంది విద్యార్థులకు)31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు జ్ఞాపకాలు ఇచ్చి వారిని సత్కరించడం జరిగింది. ఈ వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించే క్రమంలో వారి కనీస అవసరాలు తీర్చుటకు నేను ఎప్పటికీ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.. విద్యార్థులు తమ తల్లిదండ్రులను, ఈ సమాజాన్ని గౌరవిస్తూ, నాణ్యమైన విద్యా ప్రమాణాలతో చదువుతూ వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు.. ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎవరైనా 10/10 మార్కులు ఎంతమందికి వచ్చిన వారందరికీ ఉచితంగా సైకిల్ లు బహుమతిగా ఇస్తాను అని చెప్పడంతో విద్యార్థుల కళ్ళల్లో నూతన ఉత్సాహం కనపడింది. విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివితేనే వారికి ఎక్కువ శాతం సబ్జెక్టు అవగాహన వస్తుంది అని చెప్పారు...ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఇంచార్జ్ సరదా దేవి , రవీందర్ రాజు, ప్రేరణ ఫౌండేషన్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, గ్రామ గ్రంథాలయ నిర్వాహకుడు వెనుకంటి రాకేష్ , కోడం సురేష్ బాబు , జూపాక వేణు తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరి మాడ నర్సయ్య ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నేతలు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



హనుమకొండ టివి5 విలేఖరి మాడ నర్సయ్య ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టి డ బ ్ల్యు జె ఎ ఫ్ )హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ గురువారం రోజున ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల హనుమకొండ పట్టణంలో ప్రమాదవశాత్తు గాయపడి చేయి విరగడంతో గార్డియన్ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స చేయించుకుని హనుమకొండ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మాడ నర్సయ్య త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ నేతలు ఆశా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దాదాపు ఐదుగురు జర్నలిస్టులు ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మరికొందరు వర్కింగ్ జర్నలిస్టులు తమ విధి నిర్వహణలో ఇలా గాయాలపాలు అవుతున్నారని వీరికి ప్రైవేటు ఆసుపత్రిలో హెల్త్ కార్డులు పనిచేయకపోవడంతో సొంతంగా డబ్బులు పెట్టుకుంటున్నారని చాలామంది ఆర్థిక స్థోమత లేని జర్నలిస్టులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి ప్రభుత్వం వెంటనే మరణించిన జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవాలని అలాగే హెల్త్ కార్డులు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# పరిశుభ్రతకోసం వందరోజుల యాక్షన్‌ప్లాన్

## - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



*జనగామ టౌన్, జూలై 3 (ప్రభాతవార్త) :* జనగామ మున్సిపాలిటీలో పరిశుభ్రత కొరకు వందరోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తెలిపారు. గురువారం సంబంధిత అధికారులతో వంద రోజుల యాక్షన్‌ప్లాన్‌పై సమీక్షించారు. జూన్ 2వ తేదీ నుండి వందరోజుల ప్రణాళిక అమలు పరుస్తున్నామని సెప్టెంబర్ 10వతేదీ వరకు కొనసాగుతుందన్నారు. మున్సిపాలిటీలో 30వార్డులు ఉన్నాయి. ప్రతీవార్డులలో పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులను మున్సిపల్ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ పరిశుభ్రత పనులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా చేపడుతున్న పనులను కూడా ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. వర్షాలు కురుస్తున్న క్రమంలో లోతట్టు ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని, ముందుగా నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయిస్తున్నామన్నారు. సాయినగర్, శివాలయం వీధి, కుర్మవాడ, అంబేద్కర్ నగర్, గిర్ని గడ్డ, సంజయ్‌నగర్, రెడ్డిస్ట్రీట్, గీతానగర్, వీవర్స్ కాలనీలలో కాలువలను శుభ్ర పరిచామన్నారు. మురికి కాలువలలో ఆయిల్‌బాల్స్ వేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రోజువారీగా తడి, పొడి చెత్త సేకరణపై ఫోకస్ పెట్టామన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ చేపడుతూ, చెత్తచెదారం రోడ్లపైవేస్తే చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొదటి సారిగా వేస్తే 2వేలు, 2వసారి చెత్తవేస్తే 5వేలు జరిమానా విధిస్తున్నామన్నారు. ప్రతీరోజూ చేపట్టిన పనులపై ఫోటో తీస్తూ రికార్డుల్లో నమోదు చేస్తున్నామన్నారు. కూరగాయల మార్కెట్ మాంసపు దుకాణాల వద్ద వ్యర్థాలను తొలగింప చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తూ అశ్రద్ధ చేయరాదని అధికారులకు సూచించామన్నారు. సాయినగర్ ఏరియా, హైదరాబాద్ రోడ్, హన్మకొండ రోడ్‌కు ఇరువైపులా ఉన్న పెద్దమురికి కాలువలను శుభ్రం చేయించామన్నారు. అలాగే సెయింట్ మెరీస్ స్కూల్ వెనుక జి.ఎమ్.ఆర్. కాలనీలో పెద్ద డ్రైనేజిలను శుభ్రపరచడం జరిగిందన్నారు. రోడ్లకు ఇరువైపులా మట్టిని, పిచ్చి మొక్కలను తొలగిస్తూ శుభ్ర పరుస్తున్నామన్నారు. జయశంకర్ కాలనీలో కచ్చ కాలువలను శుభ్ర పరిచామన్నారు. మట్టి కుప్పలు తొలగిస్తూ, మురికి కాలువలలోని సిల్ట్ ను జె.సి.బి.తో తొలగించామన్నారు. కమర్షియల్ ఏరియాల్లో రాత్రి వేళల్లో చెత్త సేకరణ చేపడుతున్నామన్నారు. ప్రజల సహకారంతో ముందుకు పోతూ స్వచ్ఛత దిశగా జనగామ మున్సిపాలిటీని క్లీన్‌టౌన్‌గా అందమైన పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు.

# ఆర్‌యుపీపీటీఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



*జనగామ టౌన్, జూలై 3 (ప్రభాతవార్త) :* రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం (ఆర్‌యుపిపిటిఎస్) జనగామ జిల్లా సర్వసభ్య సమావేశం శ్రీ దుర్గాకాలనీ సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ములుకనూరి శంకర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కొయ్యడ వేణుగోపాల్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-చౌడారం ఎస్.ఏ హిందీ) , ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల రవి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-కంచనపల్లి, ఎస్.ఏ తెలుగు) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈఎన్నికలకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ యాదగిరి వ్యవహరించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ములుకనూరి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం ద్వారా భాషాపండితులు స్కూల్ అసిస్టెంట్ భాషలుగా పదోన్నతులు పొంది రెండు దశాబ్దాల వెట్టిచాకిరి నుండి విముక్తి పొందారని, అలాగే కొంతమంది భాషాపండితులు అప్‌గ్రేడ్‌కాక రాష్ట్రవ్యాప్తంగా 800వందల మంది మిగిలిపోయారన్నారు. ఇటీవల పాఠశాల డైరెక్టర్‌ని కలిసి మిగిలిపోయిన భాషా పండితులకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరగా త్వరలో ప్రమోషన్లు పొందుతారని ఫైల్‌రెడీ అవుతుందని పాఠశాల సంచాలకులు డిఈఓ లకు మిగిలిపోయిన భాషా పండితుల వివరాలు సేకరించాలని ఆదేశించారని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ భాషోపాధ్యాయుల సమస్యల గురించి, సంఘ పటిష్ఠతకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు. రాష్ట్రకార్యవర్గ సభ్యులుగా పెంబర్తి ప్రకాష్, మాజోజు కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులుగా దయిదా రవీందర్, మహిళా ఉపాధ్యక్షులుగా బెజుగామ కళావతి, సంయుక్త కార్యదర్శిగా పుప్పాల కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చకిలం శ్రీనివాస్, బి.కృష్ణ, పి ఎల్లయ్య, వేణుమాధవ్, యాదయ్య, నరేష్, వరంగల్ ప్రధాన కార్యదర్శి పోతుల మురళీధర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి రమేష్, గుండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానికి ఎంపీ చామల పోస్ట్‌కార్డ్



*జనగామ కల్చరల్, జూలై 3 (ప్రభాతవార్త) :* ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని పోస్టు కార్డు ద్వారా. ఈసందర్భంగా గురువారం జనగామకు వచ్చిన ఎంపీని కరెన్సీపై అంబేద్కర్ సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశరామ్ కలిసి ప్రధానికి పోస్టుకార్డుద్వారా తెలియచేయాలని కోరగా, స్పందించిన ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి పోస్టుకార్డు రాసి ఈ అంశంపై పార్లమెంట్‌లో మాట్లాడుతానని హామీ ఇచ్చారన్నారు. ఈసందర్భంగా పరుశరామ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఐదువందల మందితో పోస్టుకార్డులు రాసి బాక్సులో వేయడం జరిగిందని, జెండారూపకల్పన కమిటీ ఏర్పడిన రోజున జాతీయజెండాలో అశోక చక్రం పెట్టిన రోజు జూన్ 23నుంచి 26జనవరి 2026వరకు దేశప్రధాని మోడీకి లక్షమందితో పోస్టుకార్డు ఉద్యమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బి. శివరాజ్ యాదవ్, మేడే శ్రీనివాస్, పులి శేఖర్, తిప్పరపు ప్రసాద్, కె నాగరాజు, కె ప్రవీణ్ పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

*రఘునాథపల్లి, జూలై 3 (ప్రభాతవార్త) :* ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తిరాజు తెలిపారు. గురువారం సిపిఎం రఘునాథపల్లి మండల కమిటీ సమావేశం నిర్వహించగా మంచాల మల్లేష్ అధ్యక్షతన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చెయ్యాలని, దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, అన్నివర్గాల ప్రజలు, రైతులు, కూలీలు గ్రామపంచాయతీ కార్మికులు, హమాలి కార్మికులు, అంగన్వాడి, ఆశ, ట్రాన్స్‌పోర్ట్ రంగం, అన్ని రంగాల కార్మికులు సమ్మెలోపాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందునాయక్, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండలకమిటీ సభ్యులు పొదల నాగరాజు, మైలారం వెంకటేశ్వర్లు, ఇంజ వెంకట్ స్వామి, నామాల యాదగిరి, పొదల లవకుమార్, పొదల దేవేందర్ తదితరుల పాల్గొన్నారు.

జనగామ వార్త



## తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మోసిన్ ముస్తాబా



*నర్మెట, జూలై 3 (ప్రభాతవార్త) :* నర్మెట మండలం నూతన తహసిల్దారుగా ఎండి.మోసిన్ ముస్తాబా గురువారం బాధ్యతలు చేపట్టారు. నర్మెటలో విధులు నిర్వహించిన కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు బదిలీపై బచ్చన్నపేటకు వెళ్ళగా ఆయన స్థానంలో రఘునాథపల్లి నుండి మోసిన్ ముస్తాబా నర్మెటకు బదిలీపై వచ్చారు.

## పాఠశాల అభివృద్ధే లక్ష్యం



*బచ్చన్నపేట, జూలై 3 (ప్రభాతవార్త) :* పాఠశాల అభివృద్ధి తన వంతు కృషి చేస్తామని కేశిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి అన్నారు. గురువారం తన స్వంత ఖర్చులతో పాఠశాల ఆవరణలో సుమారు 15ట్రిప్పుల వరకు మొరం పోయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటుకు ధీటుగా బోధిస్తున్నామన్నారు. ఆమెవెంట ఉపాధ్యాయులు బి.రాము తదితరులు ఉన్నారు.

## మోటేషన్ చేయవద్దని వినతి

*బచ్చన్నపేట, జూలై 3 (ప్రభాతవార్త) :*



బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామ శివారులో గల 707సర్వే నంబర్‌లో సొప్పరి సిద్దులు అనే అతను భూభారతిలో మోటేషన్ అప్లై చేశారు. అందుకు గాను గురువారం తహసిల్దార్ మోటివేషన్ ఆపాలను వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, అట్టి స్థలాన్ని 1993లో కొనుగోలు చేయగా, కానీ కొందరు స్వార్థానికి దానిని ప్రతిసారి మోటేషన్‌కు అప్లై చేసి అమ్ముదానికి ప్రయత్నిస్తున్నారని, పేదలపొట్ట కొట్టడం సరికాదని ఈ సందర్భంగా కోడూరు శివకుమార్ గౌడ్ గ్రామప్రజల పక్షాన గురువారం తసిల్దార్‌కి వినతిపత్రం అందించి కోరారు. దీనికి డిప్యూటీ తహసీల్దార్ సానుకూలంగా స్పందించి మోటేషన్‌ను తక్షణమే పరిశీలించి తగుచర్య తీసుకుంటామని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

*నర్మెట, జూలై 3 (ప్రభాతవార్త) :* నర్మెట మండలం మచ్చుపాడుకు చెందిన మామిడాల రాజయ్య పాముకాటుతో ఇటీవల మృతి చెందాడు. కాగా, మృతుడి కుమారుడి పదవ తరగతి మిత్రులు గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో గుండేటి రామచందర్, గొల్లపల్లి రాజు, చింతకింది ప్రభాకర్, కొంపెల్లి అంబేద్కర్, రాయాలపు బాలరాజు, జడల రాజు, కనకరాజు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి**

నల్లబెల్లి, జూలై 2, (ప్రభాతవార్త)



పట్టణంతో గ్రామీణ ప్రాంతాలలో మౌళిక వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ, ఇందిరమ్మ రాజ్య లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం నుండి గుండ్లపహాడ్ వయా గాంధీ నగర్ గ్రామం వరకు 90లక్షల రుపాయల నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ నేపథ్యంలో నర్సంపేట మండలం ఇటుకాలపల్లి శివారు జాతీయ రహదారి 365 నుండి మేడపల్లి గ్రామం వరకు రూ.6కోట్లతో నిర్మాణం చేపట్టే బీటీ రోడ్డు పనులకు సైతం ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి నేరుగా రహదారులను అనుసంధానం చేస్తూ పక్కా రోడ్ల నిర్మాణం ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు అన్ని గ్రామాలలో మౌళిక వసతుల కల్పన దశల వారిగా ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చడంలో మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, మాజీ ఎంపిటిసి జిల్లా మునేందర్, మాజీ సర్పంచ్ కద్దూరి కట్టయ్య, చిట్యాల ఉపేందర్‌రెడ్డి, కాసం మదన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## బొజ్జనాయక్‌తండా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులుగా భూక్య లక్‌పతి

నర్సంపేట, జూలై 2, (ప్రభాతవార్త)



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో లక్కీడ్రా ద్వారా బొజ్జనాయక్‌తండా గ్రామ పార్టీ అధ్యక్షుడుగా భూక్య లక్‌పతి ఎన్నిక కావడం జరిగిందని ఉపాధ్యక్షుడుగా దప్పు కిషన్‌ని ఎన్నుకోవడం జరిగిందని భూక్య లక్‌పతి మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి గ్రామ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని నాకు సహకరించిన ఎమ్మెల్యేకు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రోగ్రాంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మండల ఇంచార్జి కత్తి కిరణ్, పిఏసిఎస్ చైర్మన్ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ జగన్, పార్వతమ్మ, భూక్య సారయ్య భూక్య బద్రు తదితరులు పాల్గొన్నారు.

## రాభోయే ఎన్నికలపై బీఎల్‌వోలకు అవగాహన

నల్లబెల్లి, జూలై 2, (ప్రభాతవార్త)

రాభోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఆయా పోలింగ్ బూత్‌ల బీఎల్‌వోలకు ఎన్నికలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు నర్సంపేట ఆర్డీవో ఉమారాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో తహసీల్దార్ ముప్పు కృష్ణ అధ్యక్షతన రాభోయే స్థానిక సంస్థల ఎన్నికలపై హోమ్ టూ హోమ్ విజిట్ లీస్ట్ అనే కార్యక్రమంపై బీఎల్‌వోలకు ఒక్కరోజు శిక్షణతో పాటు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో ఉమారాణి మాట్లాడుతూ బీఎల్‌వోలు హోమ్‌టూ హోమ్ ఓటర్ లీస్ట్ విషయంలో వార్డుల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు. ప్రతి ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టేటప్పుడు ఎలాంటి అవకతవకలు తప్పులు లేకుండా చూసే విధంగా లీస్టు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ కార్తిక్, చామంతి, అసెంబ్లీ లెవల్ మాస్టర్స్ డ్రైవర్స్, ట్రైనర్స్ ఎల్ సుధాకర్‌రావు, ఎస్.సతీష్‌కుమార్, అన్ని గ్రామాల పోలింగ్ బూత్‌ల బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.




## గురిజాల హైలెవల్ బ్రిడ్జి వంతెన శంకుస్థాపనపై హర్షం

నర్సంపేట, జూలై 3, (ప్రభాతవార్త)



గురిజాల హైలెవల్ బ్రిడ్జి వంతెనకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం శంకుస్థాపన చేసిన సందర్భంగా గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నర్సంపేట డివిజన్ గురిజాల గ్రామంలో పెద్ద చెరువు వద్ద శిథిలావస్థలో ఉన్న గురిజాల నుండి నర్సంపేట పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారి మార్గంలలో లోలెవల్ వంతెన స్థానంలో 3.20 కోట్ల రూపాయలతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం పట్ల గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గొలనకొండ వేణు ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బిడ్జి నిర్మాణంతో ఎన్నో ఏళ్ల కష్టాలు తీరనున్నాయని ప్రజా రవాణాకు ఎలాంటి భంగాం వాటిల్లకుండా నేటి రోజుల్లో కొనసాగుతుందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## గర్భిణీలకు ఫేస్ రికగ్నైసింగ్ సిస్టమ్

నల్లబెల్లి, జూలై 3, (ప్రభాతవార్త)



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గర్భిణీస్త్రీలకు అంగన్వాడీ టీచర్లు ఈ నెల నుండి నూతనంగా మొబైల్ ఫోన్ ద్వారా ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్ ద్వారానే ఫీడింగ్ ఇచ్చే కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ అంశంపై అంగన్వాడీ టీచర్లకు మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా పోషణ అభియాన్ సభ్యులు అనిత, శ్రీలతలు అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఫేస్ రికగ్నైజేషన్ కార్యక్రమాన్ని గర్భిణీలకు అంగన్వాడీ టీచర్ల ద్వారా చేయించారు. ఇందులో అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, సునిత, భాగ్యలక్ష్మి, సువర్ణలు పాల్గొని గృహ సందర్శన ద్వారా కార్యక్రమం చేపట్టారు. గర్భిణీస్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం జాగ్రత్తల గురించి వివరించడం జరిగిందని సూపర్‌వైజర్ అరుణ తెలియజేశారు.

# సొమ్ము ఒకరిదైతే సోకు మరొకరిది

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది తెచ్చిన నిధులతోనే నెక్కొండ రోడ్ల అభివృద్ధి**

నెక్కొండ, జూలై 3, (ప్రభాతవార్త)



సొమ్ము ఒకరిదైతే సోకు మరొకరిదన్న చందంగా నెక్కొండ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెచ్చిన నిధులతోనే నెక్కొండ మండలంలోని బ్రిడ్జీలు, చెక్ డ్యామ్‌లు, బీటీ రోడ్ల పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య అన్నారు. గురువారం నెక్కొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రత్యేక చొరవతో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెది సుదర్శన్‌రెడ్డి, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని తండాలకు బీటీ రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, గిరిజనులపైన వారికున్న ప్రేమతో తండాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎస్‌డీఎఫ్ జీవో నెంబర్ 260 ద్వారా 32 కోట్ల 56లక్షలతో అన్ని తండాలకు బీటీ రోడ్లను మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా మంజూరైన నిధులతోనే బీటీ రోడ్లు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేశారు. పంచాయతీ ఇరిగేషన్ ట్రైబల్ వెల్ఫేర్ అండ్ బిడిపార్ట్మెంట్ల ద్వారా నెక్కొండ, కేసముద్రం మండలాలను కలుపుతూ బ్రిడ్జీలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నెక్కొండ మండలంలోని వివిధ తండాలను కలుపుతూ 10 కోట్ల 42 లక్షలతో బీటీ రోడ్లను మంజూరు చేయడం జరిగిందని, గెలిచిన ఎమ్మెల్యే వాటిని రద్దు చేశారు. వాటి పనులను కూడా వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా కోరారు. గెలిచిన ఎమ్మెల్యే 19 నెలలుగా రోడ్లు, బీటీ రోడ్ల పనులు చేయకుండా టెండర్లను రద్దు చేసి అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెచ్చిన అభివృద్ధి నిధులకు, నేడు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి మేము నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. మాజీ ఎమ్మెల్యే స్పెషల్ ఎస్‌డీఎఫ్ ద్వారా నెక్కొండ మండల అభివృద్ధికి తెచ్చిన నిధులను ఆలస్యం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా సంఘాల భవనాలు కమ్యూనిటీ హాల్స్, సెంట్రల్ లైటింగ్ చర్చిలు, దేవాలయాలు, మసీదులు, వివిధ సంస్థల అభివృద్ధికి తెచ్చిన నిధులను ఉపయోగించి పనులను వెంటనే చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ ఎంపిపి జాటోతు జాటోతు రమేష్‌నాయక్, మాజీ జడ్పిటిసి సరోజ హరికిషన్‌నాయక్, మాజీ వైస్ ఎంపిపి దొనికెనా సారంగపాణి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ మండల అధ్యక్షులు గాదె భద్రయ్య, పట్టణ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి, తోట సాంబయ్య, కారింగుల సురేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, ఉపసర్పంచ్ దేవానబోయిన వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## హైలెవల్ బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

నర్సంపేట, జూలై 3, (ప్రభాతవార్త)



మండలంలోని గురిజాల గ్రామంలోని హైలెవల్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్తులు కోరారు. గురువారం గ్రామంలోని ప్రధాన కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వర్షాకాలంలో పెద్ద చెరువు వద్ద లోలెవల్ బ్రిడ్జి ప్రమాదకరంగా ఉండటంతో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హైలెవల్ బ్రిడ్జిని మంజూరి చేయించావాడన్నారు. గత ప్రభుత్వంలో అనుమతులు వచ్చి టెండర్ పిలువడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ బ్రిడ్జి పనులను ప్రారంభించినందున పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

# ఉద్యోగులకు పిఆర్సీని అమలు చేయాలి




*భూపాలపల్లి, జూలై 03, ప్రభాతవార్త*

పిఆర్సీ అమలు గడువు దాటి రెండు సంవత్సరాలు గడిచినందున వెంటనే పిఆర్సీ నివేదికను తెప్పించుకుని 1.07.2023 నుండి అమలు చేయాలని, 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పదవీవిరమణ అనంతర ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో నక్క తిరుపతి అధ్యక్షతన జరిగిన టిఎస్ యుటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సమావేశంలో చావ రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల గత ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరించిందని, సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహించాల్సి వచ్చిందని, ఈ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. లేకుంటే పోరాటాలకు ఉపాధ్యాయ, ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రతినెల రూ 700 కోట్ల బకాయిలు విడుదల చేయాలని నిర్ణయించామని చెప్పారు కానీ గత నెల 180 కోట్లు మాత్రమే విడుదల చేశారు. నిర్ణయించిన ప్రకారం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాల పనివేళలు శాస్త్రీయంగా సవరించాలని, మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, డిఈఒ, డిప్యూటీ ఈఒ, ఎంఈఒ, డైట్ లెక్చరర్ ఖాళీలను భర్తీ చేయాలని రవి కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం ప్రమాదంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని , ఊరి బడిని కాపాడుకోవాల్సిన అవసరం సమాజానికి ఉందన్నారు. ఉన్నత పాఠశాలల్లో 11,12 తరగతులను ప్రారంభించాలనే ప్రతిపాదనను స్వాగతిస్తున్నామని అయితే పాఠశాలల్లో అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించిన తర్వాతే 11,12 తరగతులను ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా ఇంటర్ విద్యలో బలంగా వేళ్ళూనుకున్న కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని పాఠశాల విద్యలో ప్రవేశించకుండా అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి, జిల్లా నాయకులు జి వీరన్న, కె శ్రీధర్, కె రమేష్, రామ్ నాయక్, ఎం రామయ్య, రఫీపాషా, అర్జున్, కోడెపాక రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పది,ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

*గణపురం జూలై 3 ప్రభాతవార్త*

ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అందిస్తున్న పదవ తరగతి,ఇంటర్ మీడియట్ కోర్సుల్లో 202526 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందెందుకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 12వ తేదీ వరకు అవకాశం ఉందని మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి తెలిపారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందిన అర్హత పత్రాలు మిగతా అన్ని బోర్డులు అందిస్తున్న అర్హత పత్రాలకు సమానమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు పూర్తి వివరాలకు 9949568522 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## భూపాలపల్లి నుండి విహారయాత్రలకు ప్రత్యేక బస్సు సేవలు

### ఆర్టీసీ డిఎం..

*భూపాలపల్లి రూరల్, జూలై 03, ప్రభాతవార్త :*



భూపాలపల్లి డిపో నుండి పుణ్యక్షేత్రాలు మరియు విహారయాత్రలకు భూపాలపల్లి డిపో నుండి ప్రత్యేక బస్సు ప్రారంభమవుతుందని. పెద్ద ఎత్తున యాత్రికులు పాల్గొనలని ప్రత్యేక బస్సు భూపాలపల్లి నుండి ప్రారంభమై ముందుగా రామప్ప దేవాలయం అనంతరం లక్నవరం చెరువు చివరగా భోగత జలపాతం సందర్శించేలా ఏర్పాటు చేయబడిందని ఈ ఎక్స్‌ప్రెస్ బస్సు ఒకరోజు ప్యాకేజీగా నడుస్తుందని పెద్దలకు 460 రూపాయలు, పిల్లలకు 250 రూపాయలు ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బస్సు సేవలను టిఎస్ఆర్టిసి భూపాల్ పల్లి డిపో వారు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యాత్ర ద్వారా పర్యాటకుల కు ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే అవకాశం లభిస్తుందని భూపాలపల్లి డిపో అధికారులు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

### కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడు తిరుపతి

*చిట్యాల, జూలై 3 ప్రభాతవార్త :*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అత్యధిక సీట్లను కైవసం చేసుకుని సత్తా చాటాలని కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడు మురహరి తిరుపతి కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైఫల్యం చెందిందని ఆరోపించారు . ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి, బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*చిట్యాల, జూలై 3 ప్రభాతవార్త ;*



హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నేడు జరగబోయే కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనానికి నియోజకవర్గంలోని గ్రామ శాఖ అధ్యక్షులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సన్నాహాక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తో పాటు డిసిసి అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మోతుక్కూరి ధర్మారావు, ఉపాధ్యక్షుడు చెట్ల సత్యనారాయణ లు హాజరై మాట్లాడారు. నియోజకవర్గము నుండి సుమారు వెయ్యి మంది సమావేశానికి హాజరుకావాలని కోరారు. సమావేశానికి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డిసిసి అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ ముఖ్య నేతలు హాజరవుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముగిరాల మధు వంశీకృష్ణ, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, జిల్లా ,మండల నాయకులు ఓరం సమ్మయ్య, చిలుముల రాజమౌళి, మార్కండేయ, అల్ల కొండ కుమార్, మర్లపల్లి కుమార్, అల్లం రాజు, బుర్ర మల్లేష్ గౌడ్, గంగాధరి రవీందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## బోనాల జాతరకు ఎమ్మెల్యే ను ఆహ్వానించిన కురుమ కులస్తులు

*భూపాలపల్లి రూరల్, జూలై 03, ప్రభాతవార్త :*



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కురుమ కులస్తులందరూ తమ ఇంటి దగ్గర నుండి బోనాలను తీసుకొని హనుమాన్ దేవాలయం వద్ద నుండి ఒగ్గు కళాకారులచే విన్యాసాలతోటి బస్టాండ్ సమీపంలోని బీరప్ప దేవాలయం వరకు బోనాల జాతర జరుగుతుందని ఈ జాతరకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతారని, భూపాలపల్లి పట్టణంలోని కురుమ కులస్తులు భక్తులు అధిక సంఖ్యలో హాజరై బోనాల జాతరను విజయవంత చేయగలరని కురుమ కులస్తులు కోరే కుమారస్వామి, బీరప్ప గుడి పూజారి కోరే సుధాకర్, రాజేందర్, అమృత అశోక్, లక్ష్మణ్, మల్లయ్య తదితరులు తెలిపారు.

## ఆదివాసీలపై అక్రమ దాడులు ఆపాలి

*భూపాలపల్లి, జూలై 03, ప్రభాతవార్త*

అడవుల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవించడం ఆదివాసుల హక్కు అని, ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల అక్రమ దాడులు ఆపాలని భారత కమ్యూనిస్టు పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. మహా ముత్తారం మండలంలోని ఆదివాసులపై ఫారెస్ట్ అధికారులు చేస్తున్న దాడులను ఉద్దేశించి గురువారం బంధు సాయిలు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారు కార్పొరేటు మతోన్మాద ఆదివాసి ప్రజా వ్యతిరేక విధానాల అనుసరిస్తూ దాడులు చేస్తున్న కారణంగా చత్తీస్గఢ్ లోని ఆదివాసీలు బతుకు జీవుడా అంటూ పొట్ట చేత పట్టుకొని తెలంగాణలోని అటవీ ప్రాంతాలలో గూడారలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారని, అదే మాదిరిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహ ముత్తారం మండలం పెగడపల్లి రేంజ్ పరిధిలోని పేగడపల్లి గ్రామ సమీపంలో గత కొన్ని సంవత్సరాలుగా వలసదివాసులు నివాసం ఉంటున్నారని వారు అన్నారు, వేరొక రాష్ట్రం నుంచి వచ్చిన వారు ఇక్కడ ఉండడానికి వీలు లేదు అనే కారణంగా ఫారెస్ట్ అధికారులు పదేపదే వారిపై దాడులు చేస్తూ వారి గుడిసెలను కూల్చివేస్తూ, వారిని విపరీతంగా కొడుతూ, వారి పంట సామాగ్రిని, అదేవిధంగా బట్టలు, సెల్ ఫోన్లు ఇతర జీవితాల వస్తువులను మొత్తం ఎత్తుకెళ్తూ ఇవ్వకుండా నరకయాతన పెడుతూ ఇబ్బందుల గురిచేస్తు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు, వలస ఆదివాసీలు భారత పౌరులు కాదా, వారికి జీవించే స్వేచ్ఛ హక్కు లేదా వారు ఎక్కడికి పోయి బతకాలి అని ప్రశ్నించారు, భారత రాజ్యాంగమే ఆదివాసీలకు ఎక్కడైనా స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించిందని వారిపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని మండిపడ్డారు. వెంటనే ఆదివాసీలపై పారేస్తా అధికారుల అక్రమ దాడులు ఆపాలని వారి నుండి ఎత్తుకెళ్లిన వస్తువులు సామాగ్రిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# పంటకాల్వల మరామత్తులకు శంకుస్థాపన

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*బయ్యారం,జూలై3,ప్రభాతవార్త:*



బయ్యారం మండలంలో పెద్దచెరువు పంటకాలువల మరామత్తులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రేఖ ఉప్పలయ్య తండ్రి రేఖ రామచంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆడపిల్లలు ఉన్న కుటుంబాలకు ఎంతో ఆసరా అవుతున్నాయని పథకాలను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 21కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 19సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు, మొత్తం 40మంది లబ్ధిదారులకు 27లక్షల 16వేల 936 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం బిగ్ టీవీ రిపోర్టర్ పిల్లల నర్సింహారావును పరామర్శించారు. నిందితులు ఎంతటి వారైనా వదిలి పెట్టొద్దని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు నాగరాజు, ఎంపిడివో విజయలక్ష్మి, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి, వేల్పుల శ్రీనివాస్, సీతారాంరెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు, రాకేష్, నాగరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## విద్యుత్‌ఘాతంతో వ్యక్తి మృతి

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



విద్యుత్‌ఘాతంతో విద్యుత్‌శాఖలో పనిచేసే ఆన్‌మాన్ కరుణాకర్‌రెడ్డి(35) మృతిచెందిన సంఘటన గురువారం మండలంలోని ఈదులపూసపల్లిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పూసపల్లికి చెందిన గట్ల కరుణాకర్‌రెడ్డి అనే వ్యక్తి విద్యుత్‌శాఖలో గత 8సంవత్సరాల నుండి అన్‌మాన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తన వ్యవసాయ బావి వద్ద మోటారు రిపేర్ అయితే మరామత్తు చేస్తున్న క్రమంలో విద్యుత్ తీగెలు ప్రమాద వశాత్తు తగులడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి బార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

**-మండల వ్యవసాయ అధికారి రాంజీ**

*బయ్యారం,జూలై3,ప్రభాతవార్త:*



మండలకేంద్రంలో సొసైటి ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంజీ రైతులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానో సాంకేతికత ఎరువల తయారిలో సరికొత్త విప్లవానికి నాంది పలికిందని పంటసాగులో కీలకమైన యూరియా తయారీలో ఇప్పుడు నానో టెక్నాలజి నూతన ఉత్పత్తి చేయడం జరుగుతుందని అన్నారు. బస్తాలో పట్టే ఎరువుని కేవలం అరచేతిలో పట్టుకొని వెళ్లే బాటిళ్లలో నిక్షిప్తం చేసి రైతుల చెంతకు తీసుకొస్తున్నారన్నారు. యూరియాను గులికల రూపంలో నుండి ద్రవరూపంలోకి మార్చడం వల్ల జరిగే ప్రయోజనాలపై జరిగిన కసరత్తు తర్వాత అందుబాటులోకి వచ్చిందన్నారు. నానో యూరియా అర లీటర(500ఎం.ఎల్)బాటిళ్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. రూ.240నానో యూరియా 45కిలోల యూరియా బస్తాకు సమానం అన్నారు. 45కిలోల బస్తాకు రూ.వెయ్యి ఖర్చు అవుతుండగా రూ.266.50లకు రైతులకు విక్రయించి మిగిలిన మొత్తాన్ని కేంద్రం రాయితీగా అందిస్తుందన్నారు. యూరియా తయారిలో స్వయంసమృద్ధి సాదించేందుకు నానోయూరియాను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. నానో యూరియాతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, రవాణా, నిల్వ సులభం అన్నారు. ఇది తయారి తేది నుండి ఏడాది వరకు పనిచేస్తుందని పంట ఉత్పాదకతను 8శాతం పెంచుతుందని, కొంత కాలవ్యవధిలో గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాలను తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉపకరణాలకై ధరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్ టౌన్,జూలై3,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాలోని దివ్యాంగులు దివ్యాంగ ఉపకరణాలకై ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంచార్జ్ డిడబ్ల్యూఓ శిరీష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శారీరక వైకల్యంగల వారికి, అందులకు, మానసిక దివ్యాంగుల సహాయార్ధం రిట్రోఫిట్టెడ్ మోటార్‌వెహికల్, బ్యాటరీ వీల్‌చైర్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్, వీల్‌చైర్స్, ల్యాప్‌టాప్, 5జి స్మార్ట్‌ఫోన్‌లు, బోధన, అభ్యసనానికి సంబందించిన సహాయ ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 7వ తేదీ వరకు చివరి తేది అని ఇట్టి అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 8978698912నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలి

*మహబూబాబాద్ టౌన్,జూలై3,ప్రభాతవార్త:*



కార్మికుల పాలిట శాపంగా మారిన లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పెరుమాళ్ల జగన్నాధం భవన్‌లో ఆకుల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో సిపిఐ ఎం.ఎల్ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, సిపిఐ ఎం.ఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు కొత్తపల్లి రవి, సిపిఐ ఎం.ఎల్ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్యలు మాట్లాడుతూ మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎనిమిది గంటల పనిదినాన్ని కార్మికులు పోరాడి సాదించుకుంటే మోడీ ప్రభుత్వం 12గంటలు పనిచేయాలని, నాలుగు లేబర్‌కోడ్స్ తీసుకరావడం కార్మికలోకానికి తీవ్ర అన్యాయం చేసినట్లేనన్నారు. స్వతంత్ర్యం వచ్చి 77ఏళ్లు గడిచిన నేటికి అనేకమందికి విద్య, వైద్యం అందకపోవడం, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడం, కనీస వేతనాలు అమలు కాకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. జూలై 9న స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి తహాశీల్దారు కార్యాలయం వరకు జరిగే ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కుంట ఉపేందర్, శ్రీధర్, నవీన్, సూర్యం, భాస్కర్‌రెడ్డి, పర్వత కోటేష్, లింగ్య, రైతు సంఘాల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, నల్లపు సుధాకర్, గుజ్జు దేవేందర్, బండపల్లి వెంకటేశ్వర్లు, దుడ్డెల రామ్మూర్తి, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, పట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిప్యూటి డియంహెచ్‌వో

*మహబూబాబాద్ టౌన్,జూలై3,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని డైక్‌సెంటర్‌ను గురువారం డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రమీలరావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీరో నుండి 18సంవత్సరాల పిల్లలను పరీక్షించాలని, అన్ని విభాగాలకు సంబందించి డెంటల్ పరీక్షలు, ఫిజియోథెరపి పరీక్షలు, కార్డియాలజి పరీక్షలు తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయాలని కోరారు. పరిస్థితి సీరియస్‌గా ఉంటే ఎంజిఎం వరంగల్‌కు పంపించాలని కోరారు. అదేవిధంగా సిబ్బంది సమయపాలన పాటించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకుంటామన్నారు. స్కూల్ నుండి రెఫర్ చేయబడ్డ పిల్లలను ముందుగా పరీక్షించి వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అలాగే బయటనుండి వచ్చే పిల్లలను కూడా పరీక్షించి తగు సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాలిని, డాక్టర్ వసుమతి, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిఈవో ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## బయ్యారం రిపోర్టర్‌పై దాడి పిరికిపంద చర్య

*బయ్యారం,జూలై3,ప్రభాతవార్త:*



బయ్యారం మండలంలో బిగ్‌టీవి రిపోర్టర్‌గా పనిచేస్తున్న పిల్లల నర్సింహారావుపై బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడాన్ని డబ్ల్యూజెఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నాయిని ఇంద్రారెడ్డి గురువారం తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన మాట్లాడుతూ భౌతిక దాడులకు పాల్పడడం అనేది పిరికిపంద చర్య అని రిపోర్టర్‌పై దాడి చేసిన వారు వెంతనే పోలీసులకు లొంగిపోవాలని హెచ్చరించారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారిపై పోలీసులు వెంటనే స్పందించి నిందితులపై కేసులు నమోదు చేసి కటకటాల్లోకి పంపించాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తరుపున కోరుతున్నామన్నారు. ఈ సంఘటనపై రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్‌రావు, దేశాయ్ న్యాలకొండలు ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకొని ఆ కుటుంబానికి మరింత ధైర్యం నింపాలని, బాధితునికి ఫోన్‌లో పలుకరించి సమస్యను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కపిల్, సుమన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే సహించేది లేదు

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే సహించేది లేదని మహబూబాబాద్ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని ట్రాఫిక్ అంతరాయం తొలగించుటకు వీది వ్యాపారులకు, షాప్ యజమానులకు వారి వస్తువులను రోడ్డుపై పెట్టకూడదని, కొనుగోలుదారులను, పాదాచారులను, వాహనదారులను ఇబ్బంది పెట్టకూడదని అన్నారు. తమకు కేటాయించిన స్థలంలో కాకుండా రోడ్డును ఆక్రమిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం ఆటోడ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. వారి వెంట ఎస్సై, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సీత్ల పండుగను

## బంజారాలు ఒకేసారి జరుపుకుందాం

*నెల్లికుదురు,జులై 3,ప్రభాత వార్త*

బ్తంజారా గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్ల భవాని (దాటుడు) పండుగను వేరువేరు తేదీల్లో కాకుండా అందరం ఒకేసారి ఈనెల 8న మంగళవారం రోజున జరుపుకుని జాతి ఐక్యతను చాటుదామని నెల్లికుదురు బిజెపి యువమోర్చా అధ్యక్షులు సురేష్ నాయక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం, ప్రేమించడం, గిరిజనుల ప్రత్యేకత అని, గిరిజనుల కట్టుబొట్టు, వేషధారణ ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రమైనవని అన్నారు. అదేవిధంగా పండుగ సందర్భంగా పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుందని ఏడుగురు అమ్మవార్లు కాళీమాత, తులజా భవాని, మేరమ్మ యాడి, (జగదాంబ మాత), సీతమ్మ మాత, మంత్రాల్ మాత, హింగ్లాజ్ మాత,ద్వాల్ ఆంగల్ యాడీలను కొలువు తీర్చే ప్రజలు, పంట పైర్లు, పశువు, సంపద ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ఆషాడ మాసం శుక్లపక్షం మొదటి లేదా రెండవ మంగళవారం గిరిజన జాతి శోభా ఉట్టిపడేలా సీత్ల పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు.

# గోవులను రక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

## గోశాల షెడ్డు నిర్మాణానికి 20వేల ఆర్థిక సహాయం

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి

*తొర్రూరు జూలై 03 ప్రభాతవార్త*



నేటి ఆధునిక యుగంలో మనుషుల మధ్య విలువలు కోల్పోతున్న ఈ సమాజంలో, మానవతా స్ఫూర్తిని నిలబెట్టే వ్యక్తులు అరుదు. అలాంటి అరుదైన గొప్ప మనస్సుతో కూడిన నాయకుడు అనుమాండ్ల తిరుపతి రెడ్డి,కేవలం రాజకీయ సేవలకే పరిమితం కాకుండా, ధర్మ మార్గాన్ని, జీవరాశిపై ప్రేమను చూపిస్తూ...గోరక్షణకు కూడా తన వంతు బాధ్యతను నిర్వర్తించారు. తొర్రూరు ప్రాంతంలోని గోశాలలో శాశ్వత షెడ్డు నిర్మాణానికి తన వంతుగా రూ.20,000 రూపాయలు విరాళాన్ని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గోవులను రక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెప్పే పని కాదు.. చేసే పనిలోనే నిజమైన సేవ ఉంటుందన్నారు. గోమాత రక్షణ అంటే మన సంస్కృతి రక్షణ అని అన్నారు.తన చిన్ననాటి నుంచీ వ్యవసాయం, పశుపోషణతో అనుబంధం కలిగి ఉన్న తిరుపతి రెడ్డి, గోమాతను దైవస్వరూపంగా భావిస్తూ ఎల్లప్పుడూ గోరక్షణ ఉద్యమాలకు మద్దతుగా నిలిచారు.గోమాత మనకు ఆహారం, వ్యవసాయానికి సహాయమూ, అలాంటి జంతువులను కాపాడటం మన కర్తవ్యమే అని అన్నారు. ఆయన చేసిన విరాళం, గోమాతలకు రక్షణగా గోభక్తులు భావిస్తున్నారు.

# సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలి

*తొర్రూరు జూలై 03 ప్రభాతవార్త*



సిపిఐ ఆధ్వర్యంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఒమా బిక్షపతి అన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ జూలై 5 6న భారత కమ్యూనిస్టు పార్టీ మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభలు కొరవి మండల కేంద్రంలో జరుగుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు 5వ తేదీన 5000 మందితో జరిగే భారీ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఈ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా జులై 6న ప్రతినిధుల సభ జరుగుతుందని ఈ ప్రతినిధుల సభకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు ఈ జిల్లా మహాసభలలో జిల్లా సమగ్ర అభివృద్ధికి కై చర్చించి పోరాటాలు రూపొందిస్తామన్నారు, వందేళ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో నిత్యం పేద ప్రజల కోసం ఉద్యమిస్తుందన్నారు.

# విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్

## - విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం అవ్వండి

## - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

*పాల్వంచ టౌన్, జూలై 3 - ప్రభాతవార్త:*




విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్ అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ జిల్లా మహాసభ నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ అరుణ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ... బ్రిటిష్ పరాయి పాలకుల చెర నుండి భరతమాత విముక్తి కోసం విద్యార్థులను అందరిని ఒక్క తాటిపైకి తీసుకురావటానికి లక్నో నగరాన బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించిందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం అనంతరం విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఆనాటి నుండి నేటి వరకు సమరశీల ఉద్యమాలు కొనసాగిస్తున్న ఈ దేశ ప్రథమ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్య ఉపాధి హక్కుల సాధనకై సమరశీల పోరాటాల కు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వలన పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని కేవలం డబ్బున్న వాడే విద్యను అభ్యసించే రోజులు రాబోతున్నాయని ఇటువంటి విద్యా వ్యతిరేక నూతన విద్యా విధానాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వర్కి అజిత్, గీ హరీష్, షాహిద్, రణధీర్ అధ్యక్షతన జరిగిన మహాసభలో మాజీ జిల్లా సహాయ కార్యదర్శి చాంద్ పాషా, జిల్లా కార్యదర్శి పహీమ్ దాదా, అధ్యక్షుడు జర్పుల ఉపేందర్, గుండాల సుజన, పవన్ సాయి, నాగేంద్ర బాబు, బతుల సాయి, వినయ్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాల విద్యార్థులకు ట్రాక్ షూస్, స్పోర్ట్స్ డ్రెస్ అందజేత

## - పాల్గొన్న ఐటీడీఏ పీవో రాహుల్

*పాల్వంచ టౌన్, జూలై 3 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో క్రీడా విద్యార్థులకు ఆటలు ఆడడానికి ట్రాక్ షూస్, స్పోర్ట్స్ డ్రెస్ మరియు స్పోర్ట్స్ మెటీరియల్‌లను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మలు అందజేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని క్రమశిక్షణతో క్రీడా తో పాటు విద్యను కూడా నేర్చుకోవాలని తెలిపారు. ఈ అకాడమిక్ సంవత్సరంలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి జాతీయస్థాయిలో ఆటలాడి పథకాలు సాధించాలని అదేవిధంగా ఈ సంవత్సరం జరగబోయే ఐఎస్ఎల్ లో చాంపియన్షిప్ సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, ఎ ఎస్ ఓ వెంకట నారాయణ, ఇన్చార్జి హెచ్ ఎం శంకర్,వార్డెన్ పోలిబోయిన వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, వీటి దొడ్డ అంజయ్య, కోచ్ వాసు,ప్రసాద్, సంజిత్ మండల్ పాఠశాల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# నృసింహ ఆలయాన్ని సందర్శించిన రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 3*



ఉద్యోగ పదవి విరమణ పొందిన రిటైర్డ్ రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ కే వీర బ్రహ్మాచారి కుటుంబ సమేతంగా మండల కేంద్రంలోని లక్ష్మీ శ్రీ నరసింహ స్వామి ఆలయాన్ని గురువారం సందర్శించారు వారికి ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి కృష్ణమాచార్యులు పూల మాల అందించి స్వాగతం పలికారు అనంతరం వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రాచుర్యం పొందిన కాకతీయుల చరిత్ర కలిగిన లక్ష్మీ శ్రీ నరసింహ ఆలయాన్ని సందర్శించడం నా పూర్వజన సుకృతంగా భావిస్తున్నాని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఆర్ ఐ బషీర్,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,పింగిలి శ్రీనివాస్, వజనపల్లి శ్రీధర్, వరదాచారి తదితరులు పాల్గొన్నారు

# కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 3*

పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ డిమాండ్ చేశారు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల ఎంపీడీవో హరి ప్రసాద్ కు గురువారం రోజు సిఐటియు మండల కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నోటీస్ అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తెచ్చి పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చిందని ఈ కోడు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీన పరుస్తుందని వాపోయారు కార్మికులకు కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేయకపోగా ఉన్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నీరు కారుస్తుందని ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల అధ్యక్ష కార్యదర్శులు బోళ్ల రాములు,బూర యాకలక్ష్మి శ్రీ,గుజ్జునూరి ప్రసాద్,ఎల్లయ్య,దర్గయ్య,దేవేంద్ర, యాకమ్మ,సుగుణమ్మ,సోమక్క, ఇద్దమ్మ,పార్వతమ్మ,ఉమ తదితరులు పాల్గొన్నారు.



# బిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

*సుబేదారి: : ప్రభాత వార్త:*

సంకల్పం గట్టిగా ఉంటే ఎంతటి పని అయినా సాధించవచ్చని.. అందుకు ఈ కమ్యూనిటీ హాల్ ఒక నీదర్శనమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బీమారం 55వ డివిజన్ లోఎంపీ గారి నిధుల నుండి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనుకులకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..... జర్నలిస్ట్ నాయకపు సుభాష్ జ్ఞాపకార్థంగా ఈ రోజు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుని త్వరలో ప్రారంభించుకో బోతుంన్నామని తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్ కోసం సుభాష్ ఎంతగానో కృషి చేశాడని వారి సంకల్పం వల్లే ఈ రోజు సాధ్యం అయ్యిందన్నారు. సుభాష్ ఇప్పుడు మన మధ్యలో లేక పోవడం బాధాకరమని అన్నారు. మరో రెండు నెలల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. సుభాష్ కుటుంబ సభ్యులు వారి వ్యక్తిగతంగా సహాయం కొరకుండా అందరికి ఉపయోగపడేలాగా వారి జ్ఞాపకార్థంగా కమ్యూనిటీ హాల్ ఉండాలని కోరుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ



సందర్భంగా సుభాష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని భగవంతున్ని ప్రార్థించారు. ఇటివల పలువురు జర్నలిస్ట్ ల ఆకాల మరణలు తనను ఎంతో బాధించాయని ఎంపీ అన్నారు. రాత్రి, పగలు అని తేడా లేకుండా పని చేస్తున్న జర్నలిస్టు సోదరులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# బిఎల్ఓలకు అవగాహన శిబిరం

*గూడూరు, జూలై 3, ప్రభాతవార్త*

మండలంలో విధులు నిర్వహిస్తున్న బిఎల్ఓలకు గురువారం ఒకరోజు అవగాహన శిబిరం నిర్వహించారు. ఈమేరకు గూడూరు రైతువేదిక భవనంలో నిర్వహించిన శిబిరంలో శిక్షకులుగా పాల్గొన్న అధికారులు బిఎల్ఓలకు పలు సూచనలు చేసారు. ఓటర్ల జాబితాలో నూతన ఓటర్లుగా పేర్లు నమోదు, మార్పులు, చేర్పులు, తొలిగింపులు వంటి అంశాలపై ధరఖాస్తుల స్వీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన వంటి అంశాల గురించి బిఎల్ఓలకు అధికారులు వివరించారు. ఈ అవగాహన శిబిరంలో మహబూబాబాద్, గూడూరు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# జూలై 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండని రాంపూర్ లో సిఐటియు విస్తృత ప్రచారం

*జులై 3, ప్రభాతవార్త, కాజీపేట :*

దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గురువారం సిఐటియు కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రాంపూర్ ఇండస్ట్రియల్ ఏరియాలో విస్తృత ప్రచారం నిర్వహించి యజమానులకు సమ్మె నోటీసులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, కాజీపేట మండలం కార్యదర్శి బొట్ల చక్రపాణి, కారు ఉపేందర్ లు మాట్లాడుతూ ....కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతంగా అమలు చేయాలని భావిస్తోందని వారు అన్నారు. అందులో భాగంగానే శబ్దాలుగా కార్మిక వర్గం పోరాటం చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చేస్తున్నది. కనీస వేతనాలు, ప్రమాద బీమా, ఉద్యోగ



భద్రత అడిగే హక్కులను పూర్తిగా హరించిపోతాయి. కార్మికులు పనిచేయాలంటే యాజమాన్యాల యొక్క దయా దక్షిణాల పైన ఆధారపడి పని చేయాల్సిందే. దీనిని వ్యతిరేకిస్తూ భారతదేశంలో ఉన్న కార్మిక సంఘాలన్నీ జులై 9 నాడు సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సార్వత్రిక సమ్మెలో రాంపూర్ ఇండస్ట్రీలో ఉన్న కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, సాంబయ్య, రమేష్, మనోహర్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టెవాగు జాతర తేదీల ఖరారు

*గూడూరు, జూలై 3, ప్రభాతవార్త*

వచ్చే సంవత్సరం మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ జాతర తేదీలను ఖరారు చేసినట్లు జాతర ప్రధాన పూజారి దారం సిద్దు తెలిపారు. మేడారం ప్రధాన జాతరకు అనుబంధంగా నిర్వహించే ఈ జాతర కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నారు. మేడారం జాతర నిర్వహణ తేదీలు కూడా ఇటీవల ఖరారు చేసి ప్రకటించిన నేపథ్యంలో వట్టెవాగు జాతర నిర్వహణ తేదీలను కూడా వెల్లడించారు. వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31 వరకు నాలుగు రోజుల పాటు జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. 28న సారాలమ్మదేవత, గోవిందరాజులు, పగిడిద్దరాజులను గద్దెలకు తరలించడం, 29న సమ్మక్క తల్లిని గద్దెకు తరలించడం జరుగుతుందని, ఆ తర్వాత రెండు రోజులు భక్తులు వనదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. పూజారుల కమిటీ, జాతర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాతర నిర్వహణ తేదీలు ఖరారు చేసినట్లు సిద్దు తెలిపారు.

# సమన్వయంతో పని చేసి సత్ఫలితాలు సాధించాలి

## అటవీశాఖ సిసిఎఫ్ భీమానాయక్

*గూడూరు, జూలై 3, ప్రభాతవార్త*



అటవీశాఖలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించినప్పుడే ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్న పనిలో సత్ఫలితాలు సాధించవచ్చని భద్రాద్రికొత్తగూడెం సిసిఎఫ్ భీమానాయక్ అన్నారు. స్థానిక అటవీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన డివిజన్ కార్యాలయ అకౌంట్స్ అధికారి కాక వీరయ్య పదవీ విరమణ వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎగ్జిక్యూటివ్, మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది అటవీశాఖకు రెండు కళ్లలాంటి వారని, వారిలో ఎవరు ఏ పొరపాటు చేసినా అటవీశాఖకు చెడ్డపేరు రావడంతో పాటు ఉద్యోగరీత్యా వారు ఇబ్బందులు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రధానంగా మారుతున్న సాంకేతిక వ్యవస్థకు అనుగుణంగా తమ పనితీరును కొనసాగించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఎప్పటికీ పనికిరాదని, దాని వల్ల మనకు తెలియకుండానే మన వెనక కొన్ని తప్పులు జరిగే ప్రమాదముంటుందని అన్నారు. ఇలాంటి వారు తమ సర్వీసులో ఎదుర్కున్న సమస్యలు, ఇబ్బందుల నుండి అదృష్టవశాత్తు బయటపడిన వారి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అటవీశాఖలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది సమయానుకూలంగా చేయాల్సిన పనులన్నీ పూర్తి భాధ్యతతో చేయాలని, ఉద్యోగులతో తప్పులు చేయించి తమ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అటవీ అధికారులు, సిబ్బంది తమ పదవీకాలం పూర్తయే వరకు విధినిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని, తద్వారా శాఖాపంˆమైన క్రమశిక్షణ చర్యలకు గురయ్యే అవకాశం కొని తెచ్చుకోవద్దని సిసిఎఫ్ సూచించారు. మంచి పేరు సంపాదించుకునేందుకు ప్రయత్నించాలన్నారు. అటవీశాఖలో 42 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ నిర్వహణ కొనసాగించి అకౌంట్స్ అధికారిగా పదవీ విరమణ చేస్తున్న వీరయ్యను ఆయన ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తోటి ఉద్యోగులు, మిత్రులు, కుటుంబ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కూడా వీరయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ విశాల్, టిఎస్జిఓస్ సెంట్రల్ సెక్రెటరీ అశ్వాక్, ఎఫ్డిఓలు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌లతో పాటు డివిజన్ పరిధిలోని ఎఫ్ఆర్వోలు, డిఆర్ఓలు, ఎఫ్బిఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘం పనితీరు భేష్

## మండల సమైక్య కార్యాలయం సందర్శించిన త్రిపుర అధికారుల బృందం

*బీబీనగర్, జూలై 3 ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల సమస్య కార్యాలయాన్ని గురువారం త్రిపుర రాష్ట్రంలోని బ్యాంకర్స్ బృందం ఎన్ ఐ ఆర్ డి ద్వారా సందర్శించారు. ఈ సందర్భంగా స్వయం సహకార సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమైక్య నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. చిన్న సంఘం, గ్రామ సంఘం, మండల సమైక్య సమావేశంలో వారు సంఘ సభ్యుల ద్వారా జరుగుతున్న అన్ని విషయాలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. సంఘాలు నిర్వహిస్తున్న లైవిల్లి హుడ్ యాక్టివిటీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్డీ కోఆర్డినేటర్ అభిషేక్, అడిషనల్ డి ఆర్ డి ఓ కోట జంగారెడ్డి, డీపీఎంలు ప్రభాకర్, వెంకటేశం, బాల్ రాజు, రవీందర్, ఏపిఎం లు శ్రీనివాస్, మల్లేశం, సీసీలు మల్లేశం, శ్రీలత, నర్మదా, ఎంఎస్ఎ స్వప్న, మండల సమైక్య అధ్యక్షురాలు ప్రజావాణి ఈసీ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అనర్థాలకు మూలం

*గూడూరు, జూలై 3, ప్రభాతవార్త*

బాల్య వివాహాలు ఎన్నో అనర్థాలకు మూలమని, చిన్న వయసులో వివాహం చేసుకున్న వారి విషయంలోనే గృహహింస అధికమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. ఆరోగ్యం మిత్ర స్వచ్ఛంద సంస్థ సిల్వర్ జూబిలీ ఉత్సవాలను పురస్కరించుకొని గూడూరులోని అరవింద విద్యాలయంలో గురువారం బాల్య వివాహాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వివాహ వయసు పూర్తిగా రాకుండానే బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, ఎంతటి వారినైనా శిక్షించే హక్కు చట్టాలకు ఉందని అన్నారు. బాల్య వివాహాల వల్ల మహిళలు సమాజంలో అట్టడుగుస్థాయిలోకి పోయే ప్రమాదముందన్నారు. చిన్న వయసులోనే గర్భధారణ, కుటుంబంలో



ప్రధాన పాత్ర పోషించాల్సిరావడం వ్యక్తిగతంగా, సమాజపరంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయన్నారు. శిశు, బాల్య మరణాలకు కూడా బాల్య వివాహాలే కారణమన్నారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలపై రూపొందించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించడంతో పాటు బాల్యవివాహాల నివారణ గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్, ఆద్యాత్మికవేత్త గుమ్మడవెల్లి శ్రీనివాస్, కందాల కృష్ణమూర్తి, ప్రసాద్, చిన్నస్వామి, రుషికేష్, సహజ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*అడ్డగూడూరు, జులై 3 ప్రభాతవార్త:*

అడ్డగూడూరు మండల బీఆర్ఎస్ యువజన విభాగ అధ్యక్షులు లింగాల అశోక్ తండ్రి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో.. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గురువారము ఆజీంపేట గ్రామంలో అశోక్ గౌడ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. మొదటగా మానాయికుంట గ్రామంలో కులస్తుల ఆహ్వానం మేరకు గంగ దేవమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు కొమ్మిడి కొమ్మనబోయిన మహేష్, కడారి లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వధ్యేయం

**- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం అని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో నిరుపేదల కలల సాకారం చేస్తున్నామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లాకేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో ఆర్డీవో ఆధ్వర్యంలో జరిగిన జనగామ నియోజక వర్గస్థాయి సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని జనగామ మున్సిపాలిటీ, జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల మండలాలలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు 816మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో నిరుపేదల కలల సాకారం చేస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో భూభారతి సదస్సులు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కారం చేస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టబోతున్నామని, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టి నిరుపేదలను ఆదుకున్నామన్నారు. 200యూనిట్లలోపు ఉచిత విద్యుత్, 500లకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్‌ప్రయాణ సౌకర్యం వంటి ప్రభుత్వ పథకాలను నిరంతరంగా కొనసాగిస్తున్నారు. వ్యవసాయం పండుగలా చేపట్టేందుకు రైతన్నకు పెద్దపీట వేశామన్నారు. రైతులు పండించిన ధాన్యంకు మద్దతుధర కల్పించి కొనుగోలు చేశామన్నారు. నిరుపేదలు ధనికులు లా సన్నబియ్యంతో కడుపునిండా భోజనం చేయాలని, సన్నాలు పండించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సన్నాలు పండించే రైతులను ప్రోత్సహించేందుకు 500లు బోనస్ గా ఇచ్చామన్నారు. రైతులకు రుణమాఫీతోపాటు రైతుభరోసా పథకం అమలు చేశామన్నారు. లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు తో స్వయంగా ఇంటికి వచ్చి ప్రారంభిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్. టి. ఐ. సభ్యులు అభి గౌడ్, ఆర్డీఓ గోపిరామ్, హౌసింగ్ పీడి మాతృ నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జనగామ నియోజకవర్గస్థాయి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# క్షయవ్యాది నిర్మూలనకై కృషిచేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*
క్షయవ్యాది నిర్మూలనకై కపడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ భారతదేశం నుండి క్షయవ్యాదిని 2030వరకు నివారించాలనే ఉద్దేశ్యంతో దేశవ్యాప్తంగా ఇంటిన్సెఫైడ్ టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో జిల్లాలో ఉన్న మొత్తం వనరబుల్ పాపులేషన్ 1,66,205మందిని స్క్రీనింగ్ చేసి పది రకాల టీబీ లక్షణాలు అయినటువంటి దగ్గు, జ్వరం, చాతిలో నొప్పి, తెమడలో రక్తం పడడం, నీరసం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉన్న వారికి తెమడ పరీక్షలు నిర్వహించి వ్యాది నిర్ధారణ జరిగితే చికిత్స అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న 171ఆయుష్‌మాన్ ఆరోగ్యమందిర్‌ల ద్వారా రెండు టీంలుగా విభజించి తెమడ పరీక్షలను తీవ్రతరం చేయడం జరుగుతుందని, లక్షణాలు ఉన్న వారిని 102 వాహనం ద్వారా క్యాంపు నిర్వహించి మహబూబాబాద్‌కు తరలించి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. చికిత్స తీసుకుంటున్న క్షయ వ్యాది గస్తులకు దాతల సహకారంతో ఆరు నెలలకు గాను ఫుడ్, బిస్కెట్స్ అందించడం జరుగుతుందని, జిల్లాలో ఇంకా ఎవరైనా దాతలు ఉంటే క్షయ విభాగాన్ని సంప్రదించి క్షయమిత్రగా పేరు నమోదు చేసుకొని వ్యాదిగ్రస్తులకు సహాయం అందించాలన్నారు. డియంహెచ్‌వో రవిరాథోడ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్‌ఎంవో జగదీష్, డాక్టర్ వెంకట్రాములు, డాక్టర్ ప్రమీలరావు, డాక్టర్ సుధీర్, డిఈవో రవీందర్‌రెడ్డి, ఇంచార్జ్ వెల్ఫేర్ అధికారిణి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# వర్ష విపత్తును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధం

**ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారుల సూచనలు పాటించాలి**

**జిల్లా వ్యాప్తంగా పునరాసా కేంద్రాలు ఏర్పాటు.**

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

*ములుగు, జూలై 3, ప్రభాతవార్త :*



జూలై, ఆగస్టు మాసాలలో జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జిల్లా ప్రజల అప్రమత్తంగా ఉంటూ అధికారులు సూచనలు సలహాలను పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో 61గ్రామాలు వరద ముంపుకు గురి అయ్యే అవకాశం ఉందని, 970 శితలవస్థ లో ఉన్న ఇండ్ల కుటుంబాల యజమానులను అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు భారీ వర్షాల సందర్భంగా వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, ప్రమాద స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 800 చెరువులు ఉండగా 13 చెరువుల పెద్దవి ఉన్నాయని, నీటి ప్రాణంతో నిండా చెరువులను ముందస్తుగా గమనించడం జరుగుతుందని వివరించారు. ప్రస్తుత వర్షాకాలంలో లోతట్టు గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో ఉండే పరిస్థితి ఉండడంతో వారికి సరిపడా నిత్యవసర సరుకులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచుతున్నామని, అధికారులు మొదటి హెచ్చరిక చేయగానే ఆయా గ్రామాల ప్రజలు సురక్షి త ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి 24 గంటల పాటు అధికారులు విధులు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేశామని, ప్రమాద పరిస్థితిలో ఉన్న 30 గ్రామాల ప్రజలకు రిస్క్ జాకెట్లను పంపిణీ చేయడంతో పాటు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచి నాలుగు బోట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను పర్యటించే పర్యాటకులు నీటి ప్రవాహాలలో దిగవద్దని, దట్టమైన అడవి ప్రాంతాలకు వెళ్ళవద్దని అన్నారు. వర్షపు విపత్తుని ఎదుర్కోవడానికి పోలీస్, అగ్నిమాపక సిబ్బంది, వైద్యశాఖ, విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశామని, లోతట్టు ప్రాంతాల లోని గర్భిణీ స్త్రీలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని వైద్య అధికారులకు తెలిపారు. 58 పునరావాస కేంద్రాలలో 15 వేల మంది ఉండే విధంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుత వర్షాకాలంన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు ,అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం. డి. రఫిక్, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపైనే ప్రతీ విద్యార్థి భవిష్యత్

**- పక్కాగా కార్యాచరణ చేపట్టాలి**

**- విద్యార్థుల ఉన్నతికై నిరంతర సమీక్షలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ప్రతీ విద్యార్థి భవిష్యత్ ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బడిబాట నమోదు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణి, అకాడమీక్ క్యాలెండర్, పదవ తరగతి అయిపోయిన విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో చేరడం, ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష లకై ముందస్తు కార్యాచరణ తదితర అంశాలమీద అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిఈఓ లతో కలిసి ఎమ్. ఈ. ఓ, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రతీ విద్యార్థి భవిష్యత్ ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉన్నదన్నారు. విద్యార్థులు ప్రతీరోజూ పాఠశాలకు వచ్చేలా రెగ్యులర్‌గా మనటరింగ్ చేసి.. ఆన్లైన్‌లో నమోదు చేయాలన్నారుటీచర్స్ ల అటెండెన్స్ కి సంబందించి ప్రతీరోజూ నివేదిక సమర్పించాలన్నారు. అత్యవసరం ఉంటేనే టీచర్‌లు లీవ్ పెట్టాలని, పాఠ్యంశాల బోధనకి ఇబ్బంది కలగకుండ లీవ్ మేనేజ్మెంట్ చేసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని స్పష్టం చేశారు. అలాగే ఏ విద్యార్థి సీజనల్ వ్యాధులు బారిన పడకుండా శానిటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతీస్కూల్ పరిశుభ్రంగా ఉండాలన్నారుకిచెన్ రూమ్ కూడా నీట్‌గా ఉండాలని.. వంటకి ఉపయోగించే నీరు శుభ్రంగా ఉండాలన్నారు. కొత్తగా అడ్మిషన్ గా తీసుకున్న విద్యార్థులు ముందు బెంచ్ లో కూర్చునేలా చేయాలనీ.. తితీది క్యాటగిరి ని పాటించాలన్నారు పదవ తరగతి విద్యార్థి ఇంటర్మీడియట్ లో చేరేలా మనటారింగ్ చేయాలన్నారు. ఈనెల 10వ తేదీలోపు ఏ విద్యార్థి ఏకాలేజ్‌లో జాయిన్ అయ్యారో.. దానికి సంబందించిన నివేదిక ఇవ్వాలన్నారు అలాగే పదవ తరగతి పరీక్ష లకై ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. పాఠశాలస్థాయి నుంచే కేరీర్ గైడన్స్ ఉండాలని బాలికలకి, బాలురలకు క్రీడలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సాహం ఇవ్వాలన్నారు ప్రతీ పాఠశాలలో కనీసం 3సోక్ పిట్స్ నిర్మించాలన్నా రు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలో మొక్కలను నాటాలన్నారు. నషాముక్త భారత్ భాగంగా హైస్కూల్ విద్యార్థుల మీద ఫోకస్ పెట్టాలన్నారు. వారి బ్యాగ్‌లను ఎప్పటికప్పుడు చెక్ చేయాలన్నారు. మండల వారిగా మ్యాపింగ్ చేసుకుని అవసరం ఉన్నవాళ్ళని హాస్టల్లో జాయిన్ చేపించాలన్నారు. అంగన్వాడీ పాఠశాలలో బోధనతీరు మెరుగు పడాలన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగల కో-ఆర్డినేటర్లు, అన్ని పాఠశాలల కేజీవిబీ, మాడల్ స్కూల్ హెడ్ మాస్టర్ లు పాల్గొన్నారు.

# సోక్‌పిట్‌లను ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా నిర్మించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
భూగర్భ జలాలను పరిరక్షించుకునేందుకు సోక్‌పీట్‌ల నిర్మాణాలు అవసరమని, ప్రతీ ఒక్కరూ నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం కలెక్టర్ లింగాలఘనపూర్ మండలంలో పర్యటించి మ్యాజిక్ సోక్‌పిట్ నిర్మాణాలను, ఫర్టిలైజర్ షాపును, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తనిఖీచేశారు. సోక్‌పిట్ నిర్మాణాన్ని పరిశీలించి ప్రతీఒక్కరూ నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలను పరిరక్షించుకునేందుకు సోక్‌పిట్‌ల నిర్మాణాలు అవసరమన్నారు. చుక్కనీరు కూడా వృధాగా పోనీయరాదని, భూగర్భ జలశాతం పెంపుకు కృషిచేయాలన్నారు. ఫెస్టిలైజర్ షాప్‌ను తనిఖీ చేశారు. ధరలపట్టికను ప్రదర్శింప చేయాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను విక్రయించేటప్పుడు రిజిస్టర్‌లో ఊరు, పేరు, సెల్‌నెంబర్‌లను నమోదు చేయాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం బండ్లగూడెంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చును ఆడిగి తెలుసుకున్నారు. ఏ సామాగ్రికి ఎంత ఖర్చు చేస్తున్నారని లబ్దిదారుల నుండి తెలుసుకుంటూ ఖర్చు తగ్గించుకుంటూ ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రవీందర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.